

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

మంగళవారం | 31 అక్టోబర్ 2023 | www.navatelangana.com

నాడెట్లుండే.. నేడెట్లుంది

- నారాయణఖేడ్ దశ దిశ మార్చినం
- సింగూర్ జలాలతో 1.5 లక్షల ఎకరాలకు నీరు
- బసవేశ్వర, నల్లవాగు ప్రాజెక్టులు
- వంద తండాలను పంచాయతీలుగా చేసినం
- నారాయణఖేడ్ హీరో భూపాల్‌రెడ్డి
- నారాయణఖేడ్ సభలో సీఎం కేసీఆర్



నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి/ నారాయణఖేడ్ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నారాయణఖేడ్ ఎట్లుండే.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నేడు నారాయణఖేడ్ ఎట్లుందో ప్రజలు ఆలోచించుకోవాలని సీఎం కేసీఆర్ అన్నారు. సోమవారం నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. నాటి నారాయణఖేడ్‌కు నేటి నారాయణఖేడ్‌కు ఆస్మాన్ ఫరక్ కనిపిస్తోందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నాడని కితాబునిచ్చారు. ఒకనాడు చిన్నీబాయి అనే లంబాడి మహిళ మీకు ఎందుకు ఓట్లేయాలని

2లో...



ఉద్యోగులు, కార్మికుల డిమాండ్స్ మేనిఫెస్టోల్లో పెట్టాలి

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో ఉద్యోగులు, కార్మికులు, అసంఘటిత రంగ కార్మికుల డిమాండ్స్ పెట్టాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. సోమవారం కార్మిక, కర్షక భవన్, ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సంద బోయిన ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో చుక్క రాములు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించరన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయని బీఆర్ఎస్ ఓటమి భయంతోనే మోసపూరిత హామీలు ఇస్తున్నట్లు కనబడుతోందన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్స్, బీజేపీలను ఓడించేందుకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ స్కీం, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్ ఇలాంటి వాగ్దానాలన్నీ అటకెక్కాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మికవర్గం తమ హక్కుల సాధన కోసం ఉద్యమిస్తుందన్నారు. 34 రోజులు సమ్మె చేసిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని మండిపడ్డారు. మున్సిపల్ కార్మికులు, ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం కార్మికులు, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ అన్ని రంగాల ఉద్యోగ కార్మికులు లక్షలాది మంది వేతనాలు పెంపు ఉద్యోగ భద్రత పర్మినెంట్ సమాన పనికి సమాన వేతనం కావాలని

2లో...

ఎలక్షన్ ఫిర్యాదుపై వెంటనే స్పందించాలి

2లో...



పొజిషన్లో ఉన్నవారికి పట్టాలు అందజేయాలి

2లో...



విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

2లో...



కమ్యూనిస్టులకు కంచుకోట



- నాడు నక్సలైట్ల ప్రభావిత ప్రాంతం
- స్థానికులకే ఎమ్మెల్యేలుగా చాన్స్
- మాటకు కట్టుబడుతున్న ప్రజలు
- ఇక్కడ వ్యవసాయమే జీవనాధారం

నవ తెలంగాణ నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గం ఒకనాడు కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉండేది. మారుతున్న పరిస్థితులలో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇక్కడ పాగా వేస్తున్నాయి. ఒకనాడు నర్సాపూర్ రాజకీయం రాష్ట్రంలో రసవతరంగా ఉండేది. సీపీఐ, కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ ఉండేది. సిపిఐ తరఫున స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి 11సార్లు బరిలో నిలవగా ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. జగన్నాథరావు కాంగ్రెస్ తరఫున 8సార్లు బరిలో నిలిచి మూడుసార్లు విజయం సాధించి మంత్రి పదవి చేపట్టారు. ఉపముఖ్యమంత్రిగా కూడా పని చేశారు. సునీతారెడ్డి కాంగ్రెస్ తరఫున మూడు పర్యాయాలు గెలుపొంది మంత్రి పదవి చేపట్టారు.

3లో...

మీకు తెలుసా!

అందోల్, పుల్కల్, మునిపల్లి మండలాలు యథాతథంగా కొనసాగుతున్నాయి. గతంలో ఇక్కడ ఉన్న సదాశివపేట మండలానికి చెందిన 20 గ్రామాలను సంగారెడ్డి సెగ్మెంట్‌లో చేర్చారు. డీలిమిటేషన్‌కు పూర్వం అల్లాదుర్గం మండలం మెజార్టీ భాగం ఒక్కడే ఉండగా ఈ మండలంలోని 5 గ్రామాలు మెదక్ సెగ్మెంట్‌లో కొనసాగాయి. టేక్మాల్ మండలం ప్రధాన భాగం ఇక్కడే ఉండగా 2 గ్రామాలు మెదక్ సెగ్మెంట్‌లో కొనసాగాయి. రేగోడ్ మండలం ఇక్కడే కొనసాగుతున్నప్పటికీ 7 గ్రామాలు మెదక్ నియోజకవర్గంలో ఉన్నాయి. అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడ్ మండలాలను పూర్తిగా అందోల్‌లోనే చేర్చారు.

జర్నలిస్ట్‌పై బీఆర్ఎస్ నాయకుల దాడి

నవతెలంగాణ-దౌల్తాబాద్

జర్నలిస్ట్‌పై దాడి చేసిన సంఘటన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి న్యూస్ కవరేజ్‌పై వెళ్లిన నవ తెలంగాణ జర్నలిస్టు శంభు లింగంపై బీఆర్ఎస్ అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, ఆయన అనుచరులు గంగాధారి స్వామి, కార్యకర్తలు కలిసి దాడి చేశారు. బాధితుడు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు, దూళ్మిట్ట మండలాల్లో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు పండించిన పంట దళారుల నోట్లోకి, అనే కథనాన్ని నవతెలంగాణ పత్రికలో ఈనెల 29న ప్రచురించడంతో స్పందించిన జిల్లా అధికారులు మద్దూరు, దూళ్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నవతెలంగాణ పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినందుకు సహకరించిన నవతెలంగాణ పత్రిక యాజమాన్యానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



నవతెలంగాణ పెద్ద శంకరంపేట



చేపల వేటకు వెళ్లి నిజాంసాగర్ బ్యాక్ వాటర్‌లో మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమ వారం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం సంగారెడ్డిపేట గ్రామ శివారులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్దశంకరంపేటకు చెందిన బొగ్గుల పెంటయ్య(32) చేపలు పడుతూ జీవనం కొనసాగిస్తున్నారు. సోమవారం చేపలు పట్టడానికి సంగారెడ్డిపేట శివారులో నిజాంసాగర్ బ్యాక్ వాటర్ వద్దకు వెళ్లాడు. అందులో చేపలు పడుతూ మునిగిపోయి అక్కడికక్కడే మతి చెందాడు. మృతుడికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సర్పంచ్



నవతెలంగాణ వెల్దుర్తి

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో వెల్దుర్తి మండల పరిధిలో శేరి రెడ్డి పల్లి తండాకు చెందిన సర్పంచి సిత్యా నాయక్ కుకునూరు గ్రామానికి చెందిన వీరన్న గారి సాగర్ రెడ్డి పెంట రెడ్డి సోమవారం నరసాపూర్ లో ఉన్న పార్టీ కార్యాలయంలో ఆవుల రాజిరెడ్డి సమక్షంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం నర్సింహారెడ్డి పోతిరెడ్డి అన్వేష్ వెంకట్ రెడ్డి మహేందర్ కొప్పులపల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై వ్యక్తి కత్తితో దాడి



మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు రెఫర్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మెదక్ ఎంపీ, బీఆ రఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అ భ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై వ్యక్తి కత్తితో దాడి చేసిన సం ఘటన దౌల్తాబాద్ మండ లం సూరంపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. సూరం పల్లిలో ఎన్నికల ప్రచారంలో చేస్తున్న ఎంపీ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై రాజు కత్తితో దాడికి దిగాడు. వెంటనే ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ యశోదకు తరలించారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి వస్తున్నాడని తెలుసుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఎఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,

నాడెట్లుండే.. నేడెట్లుంది



(మొదటి పేజీ తరువాయి)

నిలదీసిందని గుర్తు చేశారు. నీళ్ల గోడను కళ్లారా చూసిన మా ప్రభుత్వం ఏర్పడగానే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, అన్ని తండాలకు మంచినీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని పూర్తి చేశామన్నారు. సింగూర్ జలాలను నారాయణఖేడ్ మెట్ట ప్రాంతానికి తరలించేందుకు బసవేశ్వర ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామన్నారు. బసవేశ్వర, నల్ల వాగు ఎత్తిపోతల పూర్తయితే నియోజకవర్గంలో 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఓట్లు రాగానే ప్రజలు ఆగమాగం కావద్దని విజ్ఞప్తి చేశారు. ఏ పార్టీ వైఖరి ఏమిటి ఏ పార్టీ చరిత్ర ఏంది అనేది ఆలోచించుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నారాయణఖేడ్ ప్రాంతంలో ప్రజలు ఇక్కడ ఉండడానికి ఇష్టపడకపోయేదని. విపరీతమైన వలసలు ఉండేవని స్పష్టం చేశారు సాగు తాగునీటితో పాటు రవాణా సదుపాయాలు, వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాడన్నారు. మన పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో వ్యవసాయానికి 5 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదన్నారు. అక్కడి ఉప ముఖ్యమంత్రి శివకుమార్ తెలంగాణలో తిరుగుతూ కర్ణాటకలో వ్యవసాయాణికి ఐదు గంటలు కరెంటు ఇస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 24 గంటల పాటు వ్యవసాయానికి కరెంటు ఇస్తున్న తెలంగాణలో తిరుగుతూ కర్ణాటకలో ఐదు గంటల్లో మాత్రమే ఇస్తున్నామని చెప్పడంతో కాంగ్రెస్ చేతకానితనంలో అర్థం అవుతుందన్నారు.

హింసా రాజకీయాలను ఖండించాలి

ఎన్నికల్లో గెలవలేని కాంగ్రెస్ దద్దమ్మలు హింస రాజకీయాలకు పాల్పడుతున్నారని, కాంగ్రెస్ దాడులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి తీరాలని సీఎం కేసీఆర్ కోరారు. దుబ్బాక టీఆర్ఎస్ అభ్యర్థి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో గెలవలేని చేతకాని కాంగ్రెస్ హింసకు పాల్పడితే ఊరుకోమన్నారు.

నారాయణఖేడ్ అభివృద్ధి బాధ్యత నాదే

నారాయణఖేడ్ దశ దిశ మార్చామని ఇంకా జరగాల్సిన అభివృద్ధి పనులు చేసే బాధ్యత తానే తీసుకుంటానని సీఎం కేసీఆర్ అన్నారు. ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కోరినట్టుగా నల్లవాగుపై లిఫ్టు ఇరిగేషన్, మాసంపల్లి రోడ్డు మంజూరు, గురుకుల వంటి అభివృద్ధి పనులను ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేస్తామని స్పష్టం చేశారు ఇప్పటికే నారాయణఖేడ్ నియోజకవర్గంలో 100 తండాలను గ్రామపంచాయతీలుగా చేసుకున్నామన్నారు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

హ్యాట్రిక్ విజయం ఖాయం

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణ చూస్తుంటే హ్యాట్రిక్ విజయం ఖాయమనిపిస్తుందని సీఎం కేసీఆర్ అన్నారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో బీటీ రోడ్లు వేశామన్నారు. ఈ సభలో జడ్పీ చైర్మన్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ ఎమ్మెల్సీ రఘుపతి రెడ్డి మున్సిపల్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు, కార్మికుల డిమాండ్స్ మేనిఫెస్టోల్లో పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

పోరాడుతున్నారని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు, హమాలీ, బిల్డింగ్ కార్మికులు, ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించారని, అనేక డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం బీఆర్ఎస్‌ను, బీజేపీని ఓడించేందుకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కార్మిక వర్గం గురించి ప్రస్తావన చేయని పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, జిల్లా ఉపాధ్యక్షురాలు కళావతి, కాటం మధు, జిల్లా కోశాధికారి జి.భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శులు చొప్పరి రవికుమార్, సింగిరెడ్డి చంద్రారెడ్డి, ఇవకాయల శోభ, జిల్లా కమిటీ సభ్యులు వేణుగోపాల్, సందింటి రంగారెడ్డి, మామిడాల కనకయ్య, గుంటిపల్లి సుధాకర్, కొంపల్లి భాస్కర్, ఆరుట్ల రవిందర్, చింతల వెంకటయ్య, మండల భాస్కర్, గుర్రం నరసింహులు, దొమ్మెట రాజయ్య, లక్ష్మీ ఎల్లయ్య, రాజమౌళి, బర్మ కొమురయ్య పాల్గొన్నారు.

ఎలక్షన్ ఫిర్యాదుపై వెంటనే స్పందించాలి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఎలక్షన్ సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 1950 ఎలక్షన్ సంబంధం ఫిర్యాదుల టోల్ ఫ్రీ సెంటర్, ఎలక్షన్ చెక్ పోస్టులలో సీసీ కెమెరాల ద్వారా జరుగుతున్న మానిటరింగ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారంగా శాసనసభ ఎన్నికలను నిర్వహించేందుకు వివిధ పద్ధతులలో మానిటరింగ్ జరుగుతుందన్నారు. ఎన్నికలకు సంబంధించి 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు వచ్చే ఫిర్యాదులను రికార్డు చేసి తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 14 ఎన్నికల చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచుతున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఈడీయం ఆనంద్, సిసి కెమెరాల ఆపరేటింగ్ సిబ్బందిఉన్నారు.

పొజిషన్లో ఉన్న వారికి పట్టాలు అందజేయాలి

నవతెలంగాణ - సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్ కాలనీలో గల సర్వే నంబర్ 260లో పూరి గుడిసెలు వేసుకొని అక్కడే నివాసం ఉంటున్న వారికి పొజిషన్ పటాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి పి.వినోద మాట్లాడుతూ గత ఎన్నికల కంటే ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం పొజిషన్‌లో ఉన్నవారికి పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఐదేళ్ల పూర్తయినా అమలు చేయడం లేదని ఆరోపించారు. మళ్లీ ప్రజలను మరోసారి మోసం చేయడానికి కేసీఆర్ అండ్ కో మన ముందుకు వస్తోందన్నారు. ప్రజలంతా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ ప్రభుత్వానికి రాబోవు ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాధిక్ అలీ,ఎండి ముస్తఫా యాకూబలి, పోచయ్య,దత్త స్వామి, ఉమేష్,పూలమ్మ లక్ష్మి, రహిమా, బేగం, దేవి, వహిదా, బాలమణి, కళావతి పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా


నవతెలంగాణ - మెదక్

సమర్థవంతంగా ఎన్నికల విధులను నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లాలోని పిఒ, ఏపిఒ, పోలింగ్ సిబ్బందికి సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు శిక్షణ తరగతులను శ్రద్ధగా విని సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. పోలింగ్ డే సందర్భంగా పిఒ లు తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యత పై క్లుప్తంగా వివరించారు. ఎన్నికల కమిషన్ ప్రతి అంశానికి విధులకు సంబంధించిన నిబంధనలు జారీ చేసిన నేపథ్యంలో పిఒ బుక్ లో పొందుపర్చిన నియమావళి ప్రకారంగా విధులు నిర్వహించాలన్నారు. మాక్ పోలింగ్ సందర్భంగా పాటించాల్సిన అంశాల గురించి వివరించారు. మాక్ పోలింగ్ ఉదయం 5:30 గంటలలోగా పూర్తి చేయాలని, కనీసం ఇద్దరు ఏజెంట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. పిఒ లు ఎలాంటి పొరపాట్లు చేయరాదని, డిస్ట్రిబ్యూషన్ రోజు ఈవీఎం లు తీసుకొని పోలింగ్ పూర్తయిన తర్వాత తిరిగి ఇవ్వవలసిన బాధ్యత పిఒలదే అన్నారు. పోలింగ్ తర్వాత రిపోర్ట్ తయారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, తప్పులు జరిగితే క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటారని, ఓటరు బూత్ దగ్గర బిఎల్ఒ సహాయక కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు ఉంటేనే లోనికి రానివ్వాలని, నిర్దేశించిన సమయంలో పోలింగ్ ఏజెంట్ ఉండాలన్నారు. ఓటరు స్లిప్ ఐడి కాదని, ఎన్నికల కమిషన్ గుర్తించిన గుర్తింపు కార్డ్ లను తీసుకొని రావాలన్నారు. రిసెప్షన్ సెంటర్ లో టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలింగ్ బూత్ వద్ద టాయిలెట్, త్రాగు నీరు, లైటింగ్ లను ఏర్పాటు చేస్తామన్నారు. ఈవిఎం ల బాధ్యత పిఒ లదే అన్నారు. పోలింగ్ ఏజెంట్ స్థానిక పోలింగ్ స్టేషన్ లో ఉంటే అతనికి ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు వేయాలని, పోలింగ్ బూత్ ఏజెంట్ ఆ నియోజకవర్గంలో ఓటరు అయి ఉండాలన్నారు. ఓటు వేసే సందర్భంగా 18 సంవత్సరాల వయస్సు దాటిన వారు మాత్రమే అర్హులు. సహాయకులుగా వచ్చిన వారికి రైట్ హ్యాండ్ నెక్స్ ఫింగర్ కు సిరా చుక్క వేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి సర్వీస్ ఓటరు గా ఫారం-12%%% ఇవ్వడం జరుగుతుందని, ఒక్కో ఎలక్షన్ కు నిబంధనలు మారుతున్న నేపథ్యంలో పిఒ లు శిక్షణ తరగతులు శ్రద్ధగా విని ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర, ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, డీఈఒ రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

సొంత వ్యాపారంతోనే ఆర్థికంగా అభివృద్ధి

విజ్ఞాన జ్యోతి సలహా కమిటీ చైర్మన్ అచ్యుత్ రాంప్రసాద్

నవతెలంగాణ - కొండపల్లి



సొంత వ్యాపారంతోనే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని రామానాయుడు విజ్ఞాన జ్యోతి సలహా కమిటీ చైర్మన్ అచ్యుత్ రామ్ ప్రసాద్ పేర్కొన్నారు. కొండపల్లి మండలం తునికిలోని రామానాయుడు ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో 45 రోజులు అగ్రి క్లినిక్ అండ్ అగ్రి బిజినెస్ సెంటర్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సోమవారం సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషిలో కృషి ఉంటే భవిష్యత్తు ఉంటుందని, బిజినెస్‌లో లాభనష్టాలు ఆలోచించకుండా ముందుకు వెళ్లినప్పుడే భవిష్యత్తు ఉంటుందన్నారు. సర్టిఫికెట్ పొందిన ప్రతి విద్యార్థికి సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా 20 లక్షల సబ్సిడీతో బ్యాంకు లోన్ ఇస్తుందన్నారు. ఈ శిక్షణ 2002లో మొదలు పెట్టారని దీనికి చాలామంది ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ట్రైనింగ్ ఆర్గానిక్ ఫార్మింగ్, డైరీ ఫార్మింగ్, హనీ బీస్, హీరో ఫోనిక్ తోపాటు పలు రంగాల్లో శిక్షణ ఇస్తుందన్నారు. రామానాయుడు విజ్ఞాన జ్యోతి డైరెక్టర్ అర్జున్ రావు, అడ్వైజర్ కమిటీ మెంబర్ వెంకట్రావు, కెవికె శాస్త్రవేత్తలు రవికుమార్, శ్రీకాంత్, శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల నగరాన మోగించిన చంటి క్రాంతికిరణ్



నవతెలంగాణ బేక్మాల్

అందోల్ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల ప్రచారాన్ని మం డల కేంద్రమైన టేక్మాల్ గొల్లగూడెం కోరంపల్లి, గ్రామాలలో గడపగడ పకు ప్రచారాన్ని ప్రారంభించారు. టీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను చేయబోయే పనులను వివరిస్తూ కరపత్రాలను ఇంటింటికి పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటినుండి కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులు గడపగడపకు అన్యాయని గుర్తు చేశారు. టేక్మాల్ షాదుల్లా దర్గాలో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన, కార్యకర్తలతో పాటు ఆడి పాడి డప్పు వాయి ద్యాన్ని వాయించారు. స్థానికున్ని కాబట్టే ఇక్కడ ప్రజల కష్టసుఖాలు తెలుసని గుర్తు చేశారు. ఆలోచించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రధాన కార్యదర్శి అవినాష్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శ్వేతా చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముక్తార్ బాబా, ఎంపీపీ చింత స్వప్న రవి, మాజీ ఎంపీటీసీ సిద్దన్న, సర్పంచులు శివకుమార్, సుప్రజా భాస్క ర్, సత్యనారాయణ ,శ్రీనివాస్ నారాయణ, ఈర్నాల దుర్గ య్య కర్రీ నర్సింలు, గంధం పాలు పులి మల్లేష్ ఉన్నారు.

సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

నారాయణఖేడ్లో నిర్వహిస్తు న్న ముఖ్యమం త్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వా ద సభకు పెద్ద శంకరం పేట మండ ంలం నుంచి సోమవారం అధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేణులు అధిక సంఖ్యలో వెళ్లారు. పెద్ద శంకరంపేట మండలం నుండి దాదాపు 100కు పైగా వాహనాలలో ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో బిఆ ర్ఎస్ శ్రేణులు నారాయణఖేడ్ సభకు తరలి వెళ్లారు.. పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్య క్షుడు మురళి పంతులు. మండల ప్రజా ప్రతినిధులు సర్పం చులు ఎంపీటీసీలు కార్యకర్తలు సంఖ్యలో తరలి వెళ్లారు.

కిసాన్ మోర్చా అధ్యక్షులుగా రాజేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు నిజాంపేట మండల బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులుగా కల్వకుం టకు చెందిన రత్నగారి రాజేశ్వర్ రెడ్డి ని నియమించారు. నియమక పత్రాన్ని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జనగామ మల్లారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా అన్నారు.

శునకానికి పురుడు



నవతెలంగాణ-టేక్మాల్

తన పెంపుడు కుక్క పూజ గదిలో ప్రసవించడంతో ఆ ఇల్లాలు సంతోషం పట్టలేక శు నకానికి.. పిల్లలకు పురుడు పోసి తన మానవత్వాన్ని చాటు కున్నారు. మండల పరిధిలోని పాల్వంచ గ్రామానికి చెందిన కంది రేణుక తన పెంపుడు కుక్క నిండు చూలాలు పూజ గదిలో పురుడు పోసుకుని పండంటి ఆరు శునకం పిల్లలకు జన్మనిచ్చిన ఆనందాన్ని తట్టుకోలేక, పదిమందితో పంచుకోవడం కోసం ఇరుగుపొరుగు వారిని పిలిచి, తన పెంపుడు కుక్కకు పురుడు చేయాలని ఆలోచనతో ఉన్నానని, అందుకు కావాల్సిన సామగ్రి సమకూర్చుకొని కులభోజనంతో సహా, మనుషులకు ఏ విధంగా పురుగు చేస్తామో ఆ విధంగా చేసి తన మానవత్వాన్ని చాటుకున్న ఈ ఆచారాన్ని చూసి చుట్టుపక్కల వాళ్లు ఆనందం వెలిబుచ్చారు. మానవత్వాలు మంటగలిసిస్తున్న ధర్మంలో ఓ మహిళ విశ్వాసం గల జంతువైన పెంపుడు కుక్కను ఎంత ప్రేమగా చూసుకుంటుందో మాట్లాడుకోవడం ప్రజలందరూ చర్చనీయాంశంగా మారింది.

నర్సాపూర్ కమ్యూనిస్టులకు కంచుకోట

(మొదటి పేజీ తరువాయి)

నర్సాపూర్ నియోజకవర్గం 1952లో ఏర్పడగా అప్పటినుండి ఇప్పటివరకు 15సార్లు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం ఇప్పుడు 16వసారి ఎన్నికలు జరగనున్నాయి. నర్సాపూర్ నియోజకవర్గం ఏర్పడినప్పుడు నుంచి 2024 వరకు జరిగిన 12 సాధారణ ఎన్నికలు నిర్వహించారు. నర్సాపూర్ నియోజకవర్గంలో నర్సాపూర్, శివంపేట్, హత్నూర, కౌడిపల్లి, జిన్నారం మండలాలు ఉండేవి. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2009 సాధారణ ఎన్నికల నాటికి నర్సాపూర్ నియోజకవర్గంలో ఉన్న జిన్నారం మండలం నూతనంగా ఏర్పాటైన పటాన్‌చెరువు మండలంలోకి వెళ్లింది. అప్పట్లో ఉన్న రామాయంపేట నియోజకవర్గంలోని వెల్దుర్తి, కొల్చారం మండలాలు నర్సాపూర్ నియోజకవర్గంలో కలిశాయి. ఆరు మండలాలతో 2009, 2014 ఎన్నికలు జరిగాయి. 2018లో చిలిప్‌చెడ్ మండలం కొత్తగా ఏర్పడింది. ప్రస్తుత ఎన్నికల్లో మాసాయిపేట మండలం కొత్తగా ఏర్పాటు కావడంతో 8 మండలాలు అయ్యాయి.

హ్యాట్రిక్ సాధించింది ఇద్దరు నేతలు

ఈ నియోజకవర్గం నుంచి ఇద్దరూ మాత్రమే మూడుసార్లు హ్యాట్రిక్ సాధించారు. చిలుముల విఠల్ రెడ్డి ఐదుసార్లు గెలుపొంది రికార్డు సృష్టించారు. 1985, 1989, 1994 ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గెలుపొందారు అంతకుముందు 1962 1978 ఎన్నికల్లో రెండుసార్లు విజయం సాధించారు. సునీతారెడ్డి 1999, 2004, 2009లో వరుసగా మూడుసార్లు గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి రామిరెడ్డి కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. తర్వాత 1957లో ఎన్నికల నాటికి కాంగ్రెస్ నుంచి గుండం వీరయ్య విజయం సాధించారు. ఇక్కడ నుంచి 8సార్లు పోటీ చేసి జగన్నాథరావు 1967, 1972, 1983, ఎన్నికల్లో విజయం సాధించారు. 1999, 2004, 20 14, 2018లో నాలుగుసార్లు చిలుకల మదన్‌రెడ్డి పోటీలో నిలిచి రెండుసార్లు విజయం సాధించారు.

నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య

నర్సాపూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,20 211 మంది ఉన్నారు. అందులో పురుషులు1,07,587 మంది, మహిళలు 1,12,617 మంది ఉన్నారు.

వ్యవసాయంపైనే జీవనాధారం

నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు నూటికి 80 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో హత్నూర మండలం మినహా ఇతర మండలాల్లో పరిశ్రమలు లేకపోవడంతో ఈ ప్రాంతానికి చెందిన యువత బొంతపల్లి, గండిమైసమ్మ ఇతర ప్రాంతాలకు వెళ్లి పరిశ్రమల్లో పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు.



కట్టుబడి పని చేస్తున్న ప్రజలు

నర్సాపూర్ నియోజకవర్గం ప్రజలంటే మాటకు కట్టుబడి పని చేస్తారని పేరుంది. ఈ ప్రాంతంలోని ప్రజలు ఎక్కువ శాతం పార్టీలకంటే వ్యక్తులను చూసే ఎమ్మెల్యేలుగా గెలిపించిన సందర్భాలున్నాయి. మాట ఇస్తే చాలు ఇతరులు ఎంత డబ్బు ఇచ్చినా ప్రలోభాలకు గురి చేసినా లొంగరనే పేరుంది.

ఇప్పటివరకు ఎన్నికైన శాసనసభ్యులు

1952	రామ్‌రెడ్డి	కాంగ్రెస్
1957	గుండం వీరయ్య	కాంగ్రెస్
1962	విఠల్‌రెడ్డి సిపిఐ	
1967	జగన్నాథరావు	కాంగ్రెస్
1972	జగన్నాథరావు	కాంగ్రెస్
1978	విఠల్‌రెడ్డి	సిపిఐ
1983	జగన్నాథరావు	కాంగ్రెస్
1985	విఠల్ రెడ్డి	సిపిఐ
1989	విఠల్ రెడ్డి	సిపిఐ
1994	విఠల్ రెడ్డి	సిపిఐ
1999	సునీతారెడ్డి	కాంగ్రెస్
2004	సునీతారెడ్డి	కాంగ్రెస్
2009	సునీతారెడ్డి	కాంగ్రెస్
2014	మదన్‌రెడ్డి	టీఆర్ఎస్
2018	మదన్‌రెడ్డి	టీఆర్ఎస్

స్థానికేతరులకు దూరం

నర్సాపూర్ నియోజకవర్గం ప్రజలు ఎన్నికల్లో స్థానికేతరులకు దూరంగా ఉంటారు. ఇప్పటివరకు జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో నియోజకవర్గం ప్రజలు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ నియోజకవర్గం నుంచి స్థానికేతరులైన కాసాని జ్ఞానేశ్వర్ స్వతంత్ర అభ్యర్థిగా, బల్విందర్‌నాథ్ బీజేపీ అభ్యర్థిగా నర్సాపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేలుగా పోటీ చేసినా... వారికి ఓట్లు వేయకుండా స్థానికులకే ఎమ్మెల్యేలుగా ఈ నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టారు.

నక్సలైట్ల ప్రభావిత ప్రాంతం

ఒకనాడు నర్సాపూర్ నియోజకవర్గం అంటేనే రాష్ట్రస్థాయిలో నక్సలైట్ల ప్రభావిత ప్రాంతంగా పేరుంది. నర్సాపూర్ నియోజకవర్గంలో చుట్టూ దట్టమైన అడవులు ఉండడంతో పాటు నక్సలైట్ల ప్రభావిత ప్రాంతంగా పేరు ఉండడంతో ఈ ప్రాంతం అంటేనే అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉండేది.

నవతెలంగాణ తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

ఉందని గత పాలకుల హయాంలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు ఉంటుందో తెలియని పరిస్థితి ఉండేదని ఇప్పుడు రాష్ట్రంలో రైతులకు ఉచితంగా నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందిస్తున్నది కేసీఆర్ అయిందన్నారు. గతంలో



మాటకు

నవతెలంగాణ-చేగుంట

మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని అదునుగా భావించి కత్తితో ఎంపీ గారి నీ పొడిచాడని, మా నాయకుడు చీమకు కూడా హాని తలపెట్టని నాయకుడు ప్రజల కోసం పనిచేసే మహనీయుడని, బిజెపి గుండాలు ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి చేశారని, ప్రజాస్వామ్యంలో సరైంది కాదని, గ్రామాలలో, మండలాలలో ఎక్కడ కూడా

ఎంపీపై దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకుల ధర్నా



నిరసిస్తూ చేగుంట పట్టణ కేంద్రం గాంధీ చౌరస్తా వద్ద సోమవారం బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. బిజెపి ఎమ్మెల్యే నాయకులారా ఖబర్దార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెదక్ పాం ్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి దౌల్తా బాద్ మండలంలోని సోమవారం సూరం పల్లి గ్రామంలో ప్రచారం ముగించుకుని, ఒక కుటుంబాన్ని పరామర్శించి తిరిగి వస్తున్న క్రమంలో బిజెపి గుండా సెల్ఫీ ఫోటో దిగడానికి ప్రయత్నించి, ఇదే బిజెపి నాయకులను తిరగనియ్యమని మా నాయకులు పై దాడి చేస్తారా బిజెపి గుండ ల్లారా రా ఖబర్దార్ అన్నారు. ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సర్పం చ్ ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, మెదక్ జిల్లా సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయ ణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ ప్రవీణ్ కుమార్, నాయకు లు భాగ్యరాజు, నదీమ్, అలీ, పట్టణ అధ్యక్షులు యాదగిరి, సోమ సత్యనారా యణ, ఎరుకలి లక్ష్మణ్ పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధి

● మండల ఎన్నికల ఇంచార్జ్ పన్యాల భూపతిరెడ్డి

గత పాలకులతో సాధ్యంకానీ గజ్వేల్ అభివృద్ధిని కేవలం 10 సంవత్సరాలలో పూర్తి అభివృద్ధి జరిగిందని, అభివృద్ధిలో గజ్వేల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ దేనని, తిరిగి భారీ మెజారిటీతో కేసీఆర్‌ను గెలిపించుకుంటే ఇంకా అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ మండల ఎన్నికల ఇంచార్జ్ పన్యాల భూపతిరెడ్డి, మాజీ తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ గంగ మల్ల ఎలక్షన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాలాట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దేశంలోనే గజ్వేల్ ఆదర్శంగా మారిందని ఇంకా అభివృద్ధి జరగాల్సి ఉందని అది కేసీఆర్ తోనే సాధ్యమని సూచించారు. రాష్ట్రంలో ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకురావాల్సి పవర్ హాలిడే తో పరిశ్రమలు మూత పడే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఇక్కడి నుండి ముఖ్యమంత్రి పోటీ చేయడం ఇక్కడి ప్రజల అదృష్టం అని ప్రతి ఒక్కరూ బి ఆర్ ఎస్ కు మద్దతుగా ఉండి ముఖ్యమంత్రి కేసీఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాకల శేఖర్ గౌడ్, మండల వైస్ ఎంపీపీ యంజాల విట్టల్ రెడ్డి, రాష్ట్ర సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, నాయకులు శివగోని పెంటా గౌడ్, పల్లపు రమేష్, పోతారం సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి, రాహుల్ రెడ్డి, మెట్టు సుధాకర్ రెడ్డి, ఆఫ్సర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బండారు బిక్షపతి, దండుపల్లి ఉపసర్పంచ్ మహేందర్ గౌడ్, నరేందర్ గౌడ్ లతోపాటు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నార్లాపూర్, తిప్పనగుల్ల, బచ్చురాజపల్లి, జెడచెరువు, నస్కల్, రాంపూర్, నందగోకుల్, నగరం గ్రామాలలో వర్షాకాలం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలని డీసీవో ఆఫీస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కెపండిత్ సంఘం కార్యదర్శి పుట్టి నర్సింలుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం సహాయ కార్యదర్శులు దుర్గారెడ్డి. శ్రీనివాస్. మహేష్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు

నవతెలంగాణ

నేషనల్ నవక్రాంతి పార్టీ గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇంద్రగౌడ్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్: గజ్వేల్ నియోజకవర్గం నేషనల్ నవక్రాంతి పార్టీ అభ్యర్థిగా యువజన నాయకుడు సిలివేరి ఇంద్రగౌడ్‌ను పార్టీ ప్రకటించింది. ఆదివారం హైదరాబాద్‌లో నేషనల్ నవక్రాంతి పార్టీ కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు కనకం శ్రీనివాస్, కార్యదర్శి రొంపెల్ల శ్రీనివాస్ రావు చేతుల మీదుగా బీఫార్మ్ ఇంద్రగౌడ్‌కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మర్కుక్ మండలం యువజన సంఘాల అధ్యక్షులు గా మంచి గుర్తింపు తెచ్చుకుని వైఎస్సార్ తెలంగాణ పార్టీ కి రాజీనామా చేసరన్నారు.తెలంగాణ రక్షణ సమితి పార్టీ లో క్రియాశీలకంగా పని చేసి ఆ పార్టీ కి రాజీనామా చేసి, నేషనల్ నవక్రాంతి పార్టీలో చేరారన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బి ఫార్మ్ అందుకున్న ఇంద్ర గౌడ్ మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నా మీద నమ్మకంతో నాకు బి ఫార్మ్ రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నేషనల్ నవక్రాంతి పార్టీ తరపున గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుంది అని అందరూ సహకరించాలని కోరారు.

కొండపాక బీఆర్ఎస్‌లో లుకలుకలు

నవతెలంగాణ-కొండపాక

భారత రాష్ట్ర సమితి కంచుకోట అయిన ఉమ్మడి కొండపాక మండలంలోని ఆ పార్టీలో ప్రస్తుతం లుకలుకలు మొదలై ఆ కంచుకోటకు బీటలు పడుతున్నాయి ఉమ్మడి కొండపాక మండలంలో ఉన్న గ్రూపు రాజకీయాలతో బీఆర్ఎస్ పార్టీ రోజురోజుకు తన స్థాయి దిగజారిపోతుంది. గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా ఈటెల రాజేందర్ బరిలో ఉండడంతో నూతన ఉత్సాహం మొదలైంది. బీఆర్ఎస్ పార్టీలో కొందరి నాయకుల ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక పార్టీ మారే ఆలోచనలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గడ్డు పరిస్థితి ఏర్పడనుంది బీజేపీ పార్టీ అంగు ఆర్భాటాలు లేకుండా పార్టీ గ్రామాల్లో చాప కింద నీరుల విస్తరిస్తుంది ఉద్యమ కాలం నుంచి బీఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులకు ఎలాంటి గుర్తింపు లేకపోవడంతో పార్టీలో ఉన్న కొందరు సీనియర్ నాయకులు కార్యకర్తలు సైతం నిరాశ వ్యక్తం చేస్తూ పార్టీలో కొనసాగలేక పార్టీకి దూరంగా ఉంటున్నారు మరికొందరైతే సోషల్ మీడియా ద్వారా తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు బీఆర్ఎస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న కొందరు నాయకులు కార్యకర్తలను స్థానిక నాయకులు రహస్య ప్రదేశాలలో సమావేశాలు ఏర్పాటు చేసి వారిని బుజ్జగించే పనిలో ఉంటూ వారికి కావాల్సిన హామీలు ఇస్తూ పార్టీ మారకుండా ఉండేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వెంకట్రావు పేటలో చెక్ పోస్టు ఏర్పాటు



నవతెలంగాణ-తొగుట

సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో అధికారులు వాహనాలను తనిఖీ చేసేందుకు సోమవారం చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఇప్పటి నుంచి మొదలుకొని ఎన్నికలు పూర్తి అయ్యేవరకు చెక్ పోస్ట్ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో డీఎల్పీఓ మల్లికార్జున్ రెడ్డి, స్టాటికల్ సర్వే లెన్ టీమ్ అధికారి తిరుపతి, ఏఎస్ఐ రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, పోలీసు సిబ్బంది సంతోష్, స్వప్న తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన సామాజిక సేవకుడు వాజిత్ పటేల్



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణానికి చెందిన సామజిక సేవకుడు వాజిత్ పటేల్ రాష్ట్ర ఈజీఎస్ సభ్యులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో సోమవారం చేరారు. ఈ సందర్భంగా మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వాజిత్ పటేల్ తో పాటు ముఖ్య అనుచరులు అభు పటేల్, షారూఫ్ పటేల్, లవకుమార్, పాల్ తదితరులు చేరారు. మైనార్టీల కొరకు, సామాజిక సేవలో భాగస్వామ్యం అవుతు, ప్రజలకు సేవ చేయడం అభినందనియమని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇదే స్ఫూర్తి తో పార్టీకి, సిద్దిపేట అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-మద్దూరు: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి అధిక లాభాలు పొందాలని మద్దూరు ఐకెపి ఇంచార్జ్ ఏపీఎం ప్రసాద్ రావు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నర్సాయపల్లి, అర్జున్ పట్ల, లింగాపూర్, గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. .రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి అధిక లాభాలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు సిద్ది మల్లయ్య, మహేందర్, అధ్యక్షురాలు దేవరాజుల కనకలక్ష్మి, ఎర్ర లక్ష్మి, బి.లలిత, కార్యదర్శి దోప్ప రాములమ్మ, వివోఏలు రేణుక, వినోద, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

మెదక్ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- ఎమ్మెల్యే పద్మకు ఓటమి భయం పట్టుకుంది
- మైనంపల్లి చేతిలో ఓటమిపాలైన గత చరిత్రనే పునరావృతమవుతది
- ఎన్నికల నియమావళి పాటిస్తున్నా ఇబ్బంది పెడుతున్నారు
- కలెక్టర్, కమిషనర్ తీరుపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం
- కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మెదక్

మెదక్ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురబోతుందని కాంగ్రెస్ నేతలు సురేందర్‌గౌడ్, జీవన్‌రావు పేర్కొన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెదక్‌లో జరిగిన కాంగ్రెస్ విజయభేరీ యాత్రలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి కార్యక్రమానికి పెద్ద ఎత్తున వచ్చిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యాత్ర విజయవంతం కావడంతోనే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో మెదక్ కు ఎంతో అన్యాయం జరిగిందని, ఇక్కడి ప్రజలు మోసపోయి గోస పడ్డాల్సి వచ్చిందన్నారు. అయితే మెదక్ లో జరిగిన విజయభేరీ యాత్రను అడ్డుకునేందుకు పోలీసులు, మున్సిపల్ అధికారులు అధికార పార్టీ నేతల మాటలు విని ఇబ్బందులకు గురి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం లిఖిత పూర్వకంగా రాసిచ్చి అన్ని అనుమతులు తీసుకున్నాకే ఫ్లెక్సీలు, కటవుట్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకోసమే కాంగ్రెస్ యాత్రకు ఆటంకం కలిగించే విధంగా సభ సమయంలో గంట సేపు కరెంట్ తీయడం, రేవంత్‌రెడ్డి ప్రసంగించే సమయంలో అంబులెన్స్ పంపించడం, సభ స్థలికి రానివ్వకుండా కార్యకర్తల ద్విచక్ర వాహనాల తాళాలను పోలీసులు లాక్కోవడం, అడ్డుకోవడం వంటి పలు దుశ్చర్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఎమ్మెల్యే పద్మ ఆదేశాలు పాటిస్తూ మున్సిపల్ కమిషనర్ ఎలా ఫ్లెక్సీలు వేశారని హుకుం జారీ చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సైతం పారదర్శకత లేకుండా తమ పై అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కలెక్టర్ ప్రజల్లో విశ్వాసం కోల్పోయారాన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కండువాలతో జాయినింగ్ లు చేసుకుంటున్నారని, కార్యాలయానికి తాళం వేసి చర్యలు తీసుకునే దమ్ము కలెక్టర్ కు ఉందా అని ప్రశ్నించారు. అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ ఎన్నికల నియమావళిని పట్టించుకోని మున్సిపల్ కమీషనర్, కలెక్టర్ లను బదిలీ చేయాలని కోరుతూ రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పాతికేళ్ల అనుభవం ఉన్న పద్మా దేవేందర్ రెడ్డి పాతికేళ్ల కుర్రాడిని చూసి ఎందుకు భయపడుతుందని ప్రశ్నించారు. మైనంపల్లి హన్మంతరావు చేతిలో ఓటమి పాలైన గత చరిత్రనే ఈసారి ఎన్నికల్లో పురవృతమవుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రచారంలో ఎమ్మెల్యేకు ప్రతి గ్రామంలో నిరసనలు ఎదురవుతున్నాయన్నారు. ప్రజల మధ్యకు వస్తే ఎక్కడ రాళ్లతో కొడతారో అనే భయంతో దేవేందర్ రెడ్డిని దాచి పెడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో ప్రశ్నించిన ప్రజల పై దాడులకు పాల్పడిన ఎమ్మెల్యే పద్మ కుమారుడు పునీత్ ను బైండోవర్ చేస్తారా అని పోలీసులను ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిన మాట వాస్తవమే అయితే పోలీసులు లేకుండా ప్రజల్లోకి ధైర్యంగా వెళ్లగలుగుతరా అని సవాల్ విసిరారు. డబ్బు సంచుల డ్రామాను బీఆర్ఎస్ నేతలే తెర పైకి తెచ్చరాన్నరు. కేసీఆర్ సర్కారుకు కాలం చెల్లిందని, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని డిసెంబర్ 3న పదవి పోతుందని జోస్యం చెప్పారు. అర్థ రాత్రి పోలీసులు చెక్ పోస్తులు ఎతీస్తున్నారని, డబ్బు సంచులతో ఓటర్లను కొనలేరని స్పష్టం చేశారు. మెదక్ ప్రజలు చైతన్యవంతులని కాంగ్రెస్ కు బ్రహ్మండమైన మెజార్టీ పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గూడూరి ఆంజనేయులు, కౌన్సిలర్లు లింగం, శేఖర్, మాజీ కౌన్సిలర్లు అనిల్ కుమార్, గుండడి శేఖర్, ఐతరం నర్సింలు, నాయకులు హఫీజ్, అఫ్జల్ తదితరులు ఉన్నారు.

సీపీఐ సీట్ల సర్దుబాటు తేల్చని కాంగ్రెస్

- సీపీఐ నాయకుల మండిపాటు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

దేశాన్ని బీజేపీ, రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పాలకులు రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చి ప్రజలను దోచుకుంటున్నారని, బీజేపీ, బీఆర్ఎస్ పాలకుల ఓటమే లక్ష్యంగా పని చేద్దామంటే కాంగ్రెస్ అధిష్టానం సీట్ల సర్దుబాటులో ఎటూ తేల్చలేకపోయిందని సీపీఐ నాయకులు ఆరోపించారు. సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ రెండు రోజుల్లో సీట్లు సర్దు బాటులో విషయంలో సరైన నిర్ణయం తీసుకోకపోతే కాంగ్రెస్‌కే చాలా నష్టం జరుగుతుందన్నారు. ఒకపక్క పొత్తులు అంటూనే కాంగ్రెస్‌కు సంబంధించిన అభ్యర్థులను ఏకపక్షంగా ప్రకటించుకుంటూ సిపిఐ, సిపిఎం పట్ల కాంగ్రెస్ దాటవేత దోరణి సరైంది కాదని అన్నారు. సీట్ల సర్దుబాటు జరుగుతుంటే పోన్నం ప్రభాకర్ సమన్వయం పాటించడం లేదన్నారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్నా పోన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ సిపిఐ పొత్తులు ఎటు తేలకముందే సిపిఐ మండల, గ్రామ శాఖ మాజీ ప్రజా ప్రతినిధులు సిపిఐ నాయకులను కాంగ్రెస్ తో కలిసి రావాలని చరవాణి (సెల్ ఫోన్స్ కాల్స్) ద్వారా సంప్రదింపులు చేయడం సరికాదన్నారు. ఇలాంటి దిగజారుడు విధానాన్ని పోన్నం ప్రభాకర్ గౌడ్ మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాగీర్ సత్యనారాయణ, యెడల వనేష్, నియోజకవర్గం నాయకులు అందే స్వామి, కొయ్యడ సృజన్ కుమార్, చిగురుమామిడి కొహెడ మండలాల కార్యదర్శులు నాగేల్లి లక్ష్మారెడ్డి, ముంజ గోపి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, కొయ్యడ కొమురయ్య, బొజ్జపురి రాజు,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,పొదిల కుమారస్వామి, దండుగుల ఎల్లయ్య, మాడిశెట్టి శ్రీదర్ నేలవేణి స్వప్న,పొన్నాల స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు కేసీఆర్ భరోసా

- తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్న సాగర్, కొండపోచమ్మ జలాశయంలో గ్రామాలు, పంట పొలాలు కోల్పోయిన వారికి మూడోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా ఇచ్చారని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న సింగారం నిర్వాసితులతో భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకులు సమావేశమై ఏకగ్రీవ తీర్మానం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి గజ్వేల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వాసితుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల అనంతరం తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కుల, మతాలకు అతీతంగా తెలంగాణ ప్రభుత్వాన్ని దీవించాలని ఆయన కోరారు. గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. మూడోసారి ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రతాప్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ యూడెంకృష్ణారెడ్డి, రాష్ట్ర రైతు కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్, మైనార్టీ నాయకులు హైదర్ పటేల్, హైమద్ పటేల్, గణపతి, స్వామి, గుంటుక రాజు, సత్యనారాయణ, రమేష్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

సునీతాలక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రత్యేక పూజలు



నవతెలంగాణ- వెల్దుర్తి

త్వరలో జరగబోయే నర్సాపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం కోసం సోమవారం మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామంలో నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నేషనల్ హైవే పక్కన దర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం రామంతపూర్ గ్రామంలో బాధలో ఉన్న కుటుంబాలు సత్యనారాయణ, సుజాత, దుర్గమ్మ, సత్తెమ్మ, మండే కాడి స్వామి, మన్నె స్వామి,. రామంతపూర్ తండా, రాట్ల రాణి, పర్శనాయక్,. లింగిరెడ్డిపల్లి గ్రామంలో సుంచు నాగమ్మ,. కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు నియోజకవర్గంలో ఈశాన్య గ్రామమైన మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామం నుండి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఇదే నియోజకవర్గానికి మంత్రిగా పనిచేసి పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని గుర్తు చేశారు. మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిచేందుకు గెలిచేందుకు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల అప్పుడు పార్టీలు మారడం సర్వసాధారణమన్నారు. పార్టీ మారిన వ్యక్తులే మూడు నెలల అనంతరం ఏర్పడబోయే అధికార పార్టీని చూసి తాము ఎందుకు పార్టీ మారమని బాధపడి మరల పార్టీలోనికి రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

దుబ్బాక అభివృద్ధి ప్రభాకర్‌రెడ్డితోనే సాధ్యం

నవతెలంగాణ-దుబ్బాక: మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డితోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 15, 16 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక సహకారంతో దుబ్బాక మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి పనులను ఇంటింటా వివరించామన్నారు.వచ్చే ఎన్నికల్లో కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని దుబ్బాక గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.1,13,15,16,20 వార్డుల కౌన్సిలర్లు నిమ్మ రజిత, ఆస సులోచన స్వామి,పల్లె మీనా రామస్వామి గౌడ్,దేవుని లలిత చంద్రయ్య,లొంక రాజవ్వ లచ్చయ్య, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు వీణ పర్శరాములు పలువురున్నారు.



రాజ్యాంగ రక్షణ కోసం డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ళబండి శశిధర్ పిలుపు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు పూర్తి చేసుకున్న దేశంలో అట్టడుగు వర్గాలైన దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలు వెనుకబడిన తరగతుల ప్రజల జీవితాల్లో ఏమీ మార్పు రాలేదని సామాజిక న్యాయం ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టం అమలుకు రాజ్యాంగ పరిరక్షణ కోసం డిసెంబర్ 4న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ పిలుపునిచ్చారు. సోమవారం రోజు సిద్దిపేట జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో సమావేశంలో శశిధర్ మాట్లాడుతూ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నుంచి రాజ్యాంగానికి గుండెకాయ అయిన ప్రజాస్వామ్యం, సామ్యవాదం అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుంచి తొలగించారని, భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తుందని, జనాభా దామాషా ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించి దళిత గిరిజనుల అభివృద్ధికి ఖర్చు పెట్టే ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టాన్ని ఎత్తివేశారన్నారు.విస్తారంగా ఉపాధి కల్పించే ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం లేదని విపరీతమైన ధరలు పెరిగి సామాన్యులు బతకలేని స్థితినినెట్టుకొస్తున్నారన్నారు. వేలాది దళితపేటలల్లో లక్షల సంతకాలు చేయించి డిసెంబర్ 4న చలో ఢిల్లీ జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో, జిల్లా ఉపాధ్యక్షులు రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, పండుగ బాలమని, కె వెంకట చారి, జిల్లా కమిటీ సభ్యులు కొమురవెల్లి కనకయ్య, మేకల కృపాకర్, బోయిని మల్లేశం, ఎస్.కనకయ్య, గుండ్ర రవీందర్, జి. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడిని ఖండించిన సీపీఐ(ఎం)



నవతెలంగాణ సిద్దిపేట అర్బన్

ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలో పర్యటన చేస్తుంటే ఎంపీ ప్రభాకర్‌రెడ్డి పై కత్తితో దాడి చేయడం సరైంది కాదని, ఈ ఘటనను సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనాలని, దాడులు చేసే సంస్కృతి ప్రజాస్వామ్యంలో రాజకీయాలలో సరైంది కాదని అన్నారు. ఈ ఘటనను సభ్య సమాజం తీవ్రంగా ఖండించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. దాడులతో ప్రజాస్వామ్యానికి నష్టం చేకూర్చుతుందని తెలిపారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఘటనకు బాధ్యులైన వారిపై సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ-కొండపాక

మెదక్ పార్లమెంటు సభ్యుడు దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకార్ రెడ్డి పై కత్తి తో దాడి చేయడం దారుణం అని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య అన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేక దాడి చేయడము పిరికి చర్య అని అన్నారు. నిందితున్ని విచారించి దీని వెనక ఉన్న కుట్ర దారులు ఎవరైనా కఠినంగా శిక్షించాలని

నవతెలంగాణ-జగదేవపూర్

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థిపై కత్తులతో దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అని మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాసపాక యాదగిరి అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాసపాక యాదగిరి సోమవారం విలేకరులతో మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేయించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రజలతో, ప్రజల తీర్పుతో గెలిచే ధైర్యం లేక కత్తితో దాడి చేయిస్తున్నారని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ పార్టీ అంటే ప్రజల పార్టీ అని ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని గుర్తు చేశారు. ఇలా కత్తులతో పొడుచుకుంటూ పోతే గెలుపు వస్తుంది అనుకుంటే రక్తపాతాలే మొదలవుతాయని ఇలాంటి సిగ్గుమాలిన చర్యలు చేయడానికి పూనుకోవడం దుర్మార్గమని అన్నారు. ప్రతి ఒక్కరు నైతిక విలువలు కలిగిన వ్యక్తులుగా ఆలోచించి వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును సక్రమమైన పద్ధతిలో ఉపయోగించి కొత్త ప్రభాకర్ రెడ్డి ని మరియు గజ్వేల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి అభ్యర్థి కేసీఆర్ ని గెలిపించి సిగ్గుమాలిన వ్యక్తులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు.

నవతెలంగాణ-మర్కుక్

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఎంపీపై దాడి బీజేపీ మూకల పనేనని, ఓటమి భయంతో ఇలాంటి దాడులకు పాలు పడ్డటం సిగ్గు చేట్టాన్నారు. రాజకీయకంగా ప్రభాకర్ రెడ్డి ఎదుర్కొనే శక్తి లేక దాడి చేయడం పిరికి పంద చర్య అని అన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ పార్లమెంట్ సభ్యులు, దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి ముమ్మాటికీ ప్రతిపక్షాల కుట్రనేనని రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ అన్నారు. సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెదక్ ఎంపి దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకార్ రెడ్డిపై కత్తితో దాడి చేయడం ఇది ప్రతిపక్షాల కుట్రే అని అన్నారు. రాజకీయాముగా ప్రభాకర్ రెడ్డిని ఎదుర్కొనే శక్తి లేక దాడి చేయడము జరిగిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కొత్త ప్రభాకర్ రెడ్డి విజయం చూసి తట్టుకోలేక ఇలాంటి దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వ్యక్తి దాడి చేశారని అన్నారు. కొండపోచమ్మ మాజీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ ఇస్మాయిల్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొగ్గుల సురేష్, కృష్ణ గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి పాల రమేష్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ పార్లమెంట్ సభ్యులు, దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజాసేవలో కొన్ని దశాబ్దాలుగా ఉంటూ ప్రజల మన్ననలు పొందిన ప్రభాకర్ రెడ్డి పై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల సమయంలో ఎంపీపై దాడి చేయడం రాజకీయ అంశంగా పరిగణిస్తున్నామన్నారు. దుబ్బాక అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి ఎవరికి కూడా కీడు చేయని నాయకుడని ఆయన అన్నారు. సమావేశంలో భారత రాష్ట్ర సమితి నాయకులు రవీందర్, నవాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

ఎన్నికల ప్రచారంలో భాగంగా దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నానికి పాల్పడ్డ నిందితునల్ని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ దుబ్బాక మండల మైనార్టీ అధ్యక్షులు ఎండి.మక్బూల్ హుస్సేన్ డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కోలేక ఎంపీ ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. దాడికి బాధ్యులైన నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ-మర్కుక్

మెదక్ ఎంపీ, దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకార్ రెడ్డి పై కత్తి తో దాడి చేయడం బీజేపీ నాయకుల కుట్రేనని, రాజకీయంగా ప్రభాకర్ రెడ్డి ని ఎదుర్కొనే శక్తి లేక ఇలాంటి దాడులకు పాలు పడుతున్నరని మర్కుక్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన గ్రామ బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గం లో కొత్త ప్రభాకర్ రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను తట్టుకోలేక ప్రతిపక్ష పార్టీల నాయకులు ఇలాంటి దాడులను ప్రేరేపిస్తున్నారన్నారు. ఎంపీ ప్రాణాలకు ఏమైనా ఆపద సంభవిస్తే ఊరుకొనే ప్రసక్తి లేదన్నారు. సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య, పత్తి బాబు యాదవ్, మహేశ్ యాదవ్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు సంఘం నర్సింలు, వెంకటేష్, సంతోష్, సాయికుమార్, ఎండీ లతీఫ్, బీఆర్ఎస్ నాయకులు , తదితరులున్నారు.

అన్ని పాఠశాలలో అల్పాహారం పథకాన్ని అమలు చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

అల్పాహారం పథకాన్ని అన్ని పాఠశాలలో అమలు చేయాలని డీబీఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ డిమాండ్ చేశారు. సోమవారం నస్కల్ రాంపూర్ నందగోకులం గ్రామాల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహారం పథకం అమలు కావడం లేదన్నారు,ప్రభుత్వం అన్ని పాఠశాలలో అల్పాహారాన్ని అమలు చేయాలని చెప్పినప్పటికీ ఏ ఒక్క పాఠశాలలో కూడా అల్పాహారాన్ని పిల్లలకు అందించడం లేదని ఆయన అన్నారు. నిజాంపేట మండలంలో దసరా సెలవుల తర్వాత కేవలం చల్మెడ గ్రామ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మాత్రం కొనసాగుతుందని తెలిపారు. మధ్యాహ్నన భోజన కార్మికులకు పెంచిన వేతనాలను,పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. అలాగే ప్రభుత్వం తక్షణ నిర్ణయంతో అల్పార%శీ% ఏర్పాటు చేసే కార్మికులు వంట పాత్రలు లేక అల్పాహారం సామాగ్రి కొనలేక ఇప్పటికే మధ్యాహ్న భోజనం బిల్లులు సరిగా రాక పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేయడంలో వెనుక ముందు అవుతున్నారని దీనిపై ఉన్నతాధికారులు డిఈఓ ఎంఈఓ లు చొరవ తీసుకొని మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధిత అల్పాహారం ఏర్పాటు విషయంలో సలహాలు సూచనలు ఇస్తూ అన్ని పాఠశాలలో అల్పాహారం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు చేయాన్నారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజనానికి గాని అల్పాహారానికి గాని వడ్డించడంలో గ్యాస్ కనెక్షన్లు కూడా వర్కర్లకు వెసులుబాటు కల్పించాలని గ్యాస్ లు కూడా ప్రభుత్వమే వారికి అందించాలన్నారు.

గొర్రె మేకలకు నల్లమబ్బువ్యాధి నిరోధక టీకాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల వ్యాప్తంగా ఉన్న గొర్ల మేకలకు నల్ల మబ్బు వ్యాధి నిరోధక టీకాలు గొర్ల మేకల పెంపకం దారులు ఇప్పించుకోవాలని పశు వైద్యాధికారి రేఖ రసజ్ఞ సూచించారు. సోమవారం మండల పరిధిలో హస్తలపూర్ గ్రామంలో వెటర్నరీ లైఫ్ స్టాక్ అధికారి వజాలుద్దీన్ అసిస్టెంట్స్ మొయినుద్దీన్ వెంకటేష్ లతో కలిసి గొర్రెలకు నల్లమబ్బు టీకా ఇంజక్షన్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నేటి నుండి నవంబర్ 20వ తేదీ వరకు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో గొర్ల మేకల పెంపకం దారులు నల్లమబ్బు వ్యాధి నిరోధక టీకాలను వేయించుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా గొర్రెలు, 27 76 3,. మేకలు, 8 0 6 0,. మొత్తం. 35 8 2 3,. ఉన్నట్లు తెలిపారు. గోర్లు మేకల పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

మంత్రి హరీశ్ రావుకే మా మద్దతు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని రాజగోపాల్ పేట గ్రామంలో గ్రామ ఓటర్లు అందరు కలిసి మంత్రి హరీష్ రావు ఏకగ్రీవ తీర్మానాన్ని సోమవారం అందజేశారు. గ్రామాల్లో కుల సంఘాలు ఏకతాటిగా వచ్చి మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీకి జై కొట్టారు.మేమంతా హరీష్ రావు వెంటే ఉంటామని గ్రామానికి చెందిన గంగపుత్రలు, మాదిగ, కులస్తులు . మాల కులస్తులు శ్రీ కృష్ణ యాదవ సంఘం, రజక సంఘం, గౌడ సంఘం, కుల సంఘాల నేతలు ఏకగ్రీవ తీర్మాలు అందజేశారు. మంత్రి హరీష్ రావు దేశంలో ఎక్కలేని విధంగా ఎన్నికలలో లక్ష యాభై వేల మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. మంత్రి హరీష్ రావుకి ఎల్లప్పుడు మా మద్దతు బీఆర్ఎస్ పార్టీకి, కారు గుర్తుకే అని స్పష్టం చేశారు. రాజగోపాల్ పేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మంత్రి హరీష్ రావుది అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, దువ్వల మల్లయ్య, రాగుల సారయ్య, గ్రామ సర్పంచ్ ఎల రాజేందర్, ఎంపీటీసీ జాజాల సుమలత చందు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కమాల్ షరీఫ్, కోనేటి సత్యం, రంగు రాజు గౌడ్, తత్తరి రామచంద్రం, పరమాండ్ల మల్లేశం, వివిధ కుల సంఘాల అధ్యక్షులు పూస రవీందర్, గౌరాయపల్లి రాజమౌళి, ముంద్రాతి రాములు, తలారి కొమురయ్య, రంగు ఆంజనేయులు గౌడ్, సుదగోని రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా మచ్చలేని నాయకుడు సతీష్‌ను గెలిపించుకుందాం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పార్టీలకతీతంగా సాయం కావాలనే వారికి అండగా నిలిచిన మచ్చలేని నాయకుడు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను పార్టీలకతీతంగా గెలిపించుకుందామని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని 7వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో పంపిణీ చేస్తూ వొడితల సతీష్ కుమార్ కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత, వాల సుప్రజా నవీన్ రావు, గోవిందు రవి, గుల్ల రాజు, ఐలేని శంకర్ రెడ్డి, యండి అయూబ్, బొల్లం శ్రీలత, చిట్టి గోపాల్ రెడ్డి, బండి పుష్ప, గందె చిరంజీవి, కూతాటి విజయ భాస్కర్, లక్ష్మణ్ నాయక్, వాలా నవీన్ రావు, పూదరి రవీందర్, ఇందిరాల సారయ్య, నవీన్ పాస్టర్, స్వరూప, బోనగిరి రజిత, భూపతి రెడ్డి నాగరాజు, దొంతర బొయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మూరి లోకల్.. పల్లా నాన్‌లోకల్

- కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి

కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లోకల్ వ్యక్తి పల్లా రాజేశ్వర్ రెడ్డి నాన్ లోకల్ అని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి అన్నారు. సోమవారం కొమరవెల్లి లోకాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డిమాట్లాడుతూ జనగామలో రెండుసార్లు స్థానికేతరుడైన ముత్తిరెడ్డి నీ గెలిపిస్తే నియోజకవర్గం మొత్తం దోచుకున్నాడనిఅన్నారు. మరోసారి స్థానికేతరుడే బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వస్తున్నాడని ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. రైతులు పండించిన వడ్లకు మద్దతు ధర మీద రూ 500 బోనస్ చెల్లిస్తుందని, మహిళలకు సిలిండర్ 500 కే ఇస్తుందని తెలిపారు. చేయి గుర్తుపై ఓటు వేసి కొమ్మూరిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలుకొయ్యడ రాజమణి శ్రీనివాస్ గౌడ్,లింగంపల్లి కవిత కనకరాజు, నాయకులు మేడికుంట శ్రీనివాస్, పోతుగంటి రవి, వల్లద్రి అంజిరెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్,సార్ల లింగం, ఎక్కల దేవి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-తొగుట

సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో యువకులు బీఆర్ఎస్ చేరారని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. సోమవారం మల్లన్నసాగర్ ముంపు గ్రామం,గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లె పహాడ్ గ్రామంలో 100 మంది యువ కులు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో, యూత్ నాయకుడు నరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి నుండి బీఆర్ఎస్ పార్టీలోకి ఎఫ్డిసి చైర్మన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు.తమ సంపూర్ణ మద్దతు కేసీఆర్ కు ఉంటుందని వారు తెలిపినట్లు పేర్కొన్నారు. యువత బీఆర్ఎస్ లో చేరినందుకు వారిని అభినందించి చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.తెలిపిన వంటేరు ప్రతాప్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత గోవింద్,ఉప సర్పంచ్ లలిత నాగ రాజు, నాయకులు నంద్యా, మల్లేశం, ఎక్స్ జెడ్పిటిసి, గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రానికి మత్స్యశాఖ అధ్యక్షుడు సొప్పరి సాయిలు అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ తరుపున రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా పొదుపు సంఘం సభ్యుడు కావడంతో మూడు వేలు అందించారు. మృతుని కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీకి అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సోసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, మత్స్య సంక్షేమ జిల్లా అధికారి మల్లేశం, జిల్లా మత్స్యకారులు తుపాకుల బాల్ రంగం, పిల్లి నారాయణ, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, ఎనగందుల యాదగిరి, మండల ముదిరాజ్, మత్స్యకారులు పరామర్శించారు.



గిరిజన ఆత్మబంధు మండల అధ్యక్షునిగా జాటోత్ కాల్ రామ్ నాయక్

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల గిరిజన ఆత్మబంధు మండల అధ్యక్షునిగా హనుమతాండ గ్రామానికి చెందిన జాటోత్ కాల్ రామ్ నాయక్‌ను తెలంగాణ రాష్ట్ర గిరిజన సాంఘిక శాఖ సెక్రెటరీ రూప్ సింగ్ నియమించారు. ఈ సందర్భంగా జాటోత్ కాల్ రామ్ నాయక్‌ను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మంద యాదగిరి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, సుజాత శ్రీనివాస్, దోమ బాలమణి బాలకృష్ణ, శివలాల్, బైరాన్ పల్లి ఎంపీటీసీ నందన బోయిన నర్సింలు, మాజీ జెడ్పిటీసీ నాచగోని పద్మ వెంకట్ గౌడు, బీఆర్ఎస్ నాయకులు ఆరే సాయిలు, ఉప్పలయ్య, గిరిజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి చేయడం హేయమైన చర్య

సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

దుబ్బాక టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి తెలి పారు. సోమవారం మండల కేంద్రంలో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడికి నిరసనగా దుకాణ సముదాయాల బంధు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్రజాస్వామ్య దేశంలో అత్యా రాజకీయాలు, గూండా రాజకీయాలు చేయడం సరికాదని మ ండి పడ్డారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం మెదక్ ఎంపీ అహర్నిశలు కృషి చేస్తుంటే ఆయనపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. నియోజకవర్గంలో జనం బీఆర్ఎస్ పార్టీకి చూపి స్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయ కులు దాడులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ యాదగిరి, మాజీ ఎంపిటిసి రమేష్, చంద్రారెడ్డి, ఛత్రి శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బైరా గౌడ్, అనిల్, నాయకులు బండారు రమేష్ గౌడ్, శ్రీనివాస్, ఎల్లం, బాలరా జ్, బిక్షపతి, భాస్కర్ గౌడ్,ఉప్పరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ ప్రక్రియకు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని సమకృత కార్యాలయాల సముదాయంలో ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియకు ఏర్పాటు చేయాలని హుస్నాబాద్ ఆర్‌డీఓ బేన్ సాలెమ్ కు తెలిపారు. ఐఓసీ కి 100 మీటర్ల దూరంలో కార్యకర్తలు, ర్యాలీలు లాంటివి ఆపేలా ఏర్పాటు చేయాలని ఏసీపీ సతీష్ కు తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు మాత్రమే లోప లికి అనువదించిన వారి వాహనాలకు మాత్రమే పార్కింగ్ సదుపాయం, వాటర్ ఫెసిలిటీ లాంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. అనంతరం తెలంగాణ మోడల్ స్కూల్ లో ఎలక్షన్ స్ట్రాంగ్ రూమ్ మరియు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లను పరిశీలించారు. కేంద్ర బలగాల గార్డులతో మాట్లాడుతూ.. డ్యూటి సమయ వేలలు అడిగి తెలుసు కున్నారు. గాడ్స్ అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. సిసి కెమెరా ఫుటేజ్ టివి ని పరిశీలిస్తు ఓక వేల ఏమైన సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే హుస్నాబాద్ ఆర్ డీఓ లేదా ఎంఆర్‌ఓకు తెలుపాలని బీఎస్ఎఫ్ గాడ్స్‌కు తెలిపారు. కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ సతీష్ సిఐ ఎర్రల్ల కిరణ్, ఎస్సై మహేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష మెజారిటీ కి హామీ ఇచ్చిన జగదేవపూర్ నాయకులు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల మల్లన్న ఆలయం వద్ద జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ద నాగరాజు అద్వర్యం లో బీఆర్ఎస్ పార్టీ గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహి ంచారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర బీఅరెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ యువకులు కార్యకర్తలు అందరిని కలుపుకొని పోవాలని నాయకులు సూచించడం జరిగింది. కేసీఆర్ ను వచ్చే ఎన్నికల్లో లక్ష మెజారిటీ తో గెలిపించాలన్నారు. అందుకు అనుగుణంగా కష్ట పడతా మని అందరు హామీ ఇచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, ఆత్మకమిటి చైర్మెన్ గుండ రంగారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు రాచర్ల నరేష్, స్థానిక ఎంపీటీసీ కవిత శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ కొంపెల్లి కర్ణాకర్ మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బల్, కొండాపోచ్చమ్మ డైరెక్టర్ కనకయ్య, ఉపసర్పంచ్ బింగి మల్లేశం, యువజన సంఘాలు ఇతర నాయకులు యువత కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని ప్రభుత్వ దవాఖానలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంతోషి మాత ఆలయం పక్కన నూతన గోశాలకు షెడ్డు నిర్మాణం ప్రారంభించి, దాదాపు పదిమంది మహిళలకు సామూహిక సీమంతం నిర్వహించి, గొడుగులు, దుప్పట్లు అందజేశారు. అనంతరం, గజ్వేల్ ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అబినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల మెట్టయ్య కోర్టు జడ్జి ప్రియాంక, లయన్స్ క్లబ్ 320 డిస్టిక్ గవర్నర్ లక్ష్మి, రీజియన్ చైర్మెన్ గుడాల రాధాకృష్ణ, కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్ పురోహితులు రాజశేఖర శర్మ, లయన్స్ క్లబ్ రీజి



యన్ సెక్రటరీ సంజయ్ గుప్తా, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రజ్ఞా అధ్యక షులు పరమేష్, లయన్ పరమేశ్వర చారి, నాగేందర్, ఎల్లం రాజు, దొంతుల సత్యనారాయణ,సంతోష్, కొత్త శ్యాంసు ందర్, బచ్చునాగరాజు, నాగభూషణం, వాసు, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అధికార మార్పుతోనే..దోపిడీకి విముక్తి

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ

నవతెలంగాణ-బెజ్జంకి

గత తొమ్మిదేళ్లుగా రాష్ట్ర అభివృద్ధి పేరునా ప్రజాధనాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా దోపిడీ చేసిందని దీంతో సామాన్య ప్రజలు మోయలేని భారాలను ఇటు రాష్ట్రంలో బీఆర్ఎస్, అటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు గుదిబండలా మారాయని ఈ ఎన్నికల్లో అధికార మార్పుతోనే దోపిడీకి విముక్తి లభిస్తుందని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లాధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయం వద్ద ఏర్పాటుచేసిన అయా పార్టీల శ్రేణుల చేరికల కార్యక్రమానికి కవ్వంపల్లి సత్యనారాయణ హజరయ్యారు.పలువురు బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి సత్యనారాయణ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. తెలంగాణ వాదాన్ని తుంగలో తొక్కి కేవలం అధికారం, రాజకీయ ప్రయోజనాల కోసమే టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చుకున్న ఘనత సీఎం కేసీఆర్ దక్కిందన్నారు .బీఆర్ఎస్ ప్రభుత్వానికి



అధికార ఆరాటమే..గాని సామాన్య ప్రజల జీవనం విధానంపై పట్టింపులేదని..మళ్లీ అధికారం చేపట్టాలే..బడుగుబలహీన వర్గాల ప్రజలను పూర్తిగా అణచివేయలనేదే నేటీ బీఆర్ఎస్ యత్నమన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటవుతుందని దీమా వ్యక్తం చేశారు. నీరుపెదలు, బడుగుబలహీన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు తమ శక్తి ఎంటో ఈ ఎన్నికల్లో నిరూపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు దామోదర్, ముక్కీస రత్నాకర్ రెడ్డి, రొడ్డ మల్లేశం, మంకాల ప్రవీన్, మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్, బోనగిరి రాజేందర్, శానగొండ శ్రావణ్, పోతిరెడ్డి ముధుసూదన్ రెడ్డి, శెట్టి రాజు, మానాల రవి, దోనే వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



రాజకీయంగా ఎదురుకోలేక దాడులు

నవతెలంగాణ-సిద్దిపేట

ఎంపి, బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన సంఘటన బాధాకరం, దురదృష్టకరమని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తునట్లు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ ఉద్యమం అహింస యుతంగా 14ఏళ్ల పాటు పోరాటం చేసిన పార్టీ అని, ఏనాడు భౌతిక దాడులకు పాల్పడలేదాని అన్నా రు. దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడి రాజకీయ కుట్ర లో భాగమే నని, రాజకీయకీయంగా ఎదురుకోలేక ఇలాంటి దాడులకి పాల్పడుతున్నారని అన్నారు. దాడుల ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడికి కారణమైన వారి పై కఠిన చర్య తీసుకొని దీని వెనుక ఎంతటి వారు ఉన్న శిక్ష వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వ్యక్తిగత సహాయ కులు రాము, ఒకటవ వార్డ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

నవతెలంగాణ-తొగుట

సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో యువకులు బీఆర్ఎస్ చేరారని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. సోమవారం మల్లన్న సాగర్ ముంపు గ్రామం, గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లె పహాడ్ గ్రామంలో 50 మంది యువకులు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ నుంచి యువకులు బీఆర్ఎస్ పార్టీలోకి ఎఫ్డిసి చైర్మన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత గోవింద్, ఉప సర్పంచ్ లలిత నాగరాజు, నాయకు లు నంద్యా, మల్లేశం, ఎక్స్ జెడ్పిటిసి, గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ శ్రేణులు..

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని పలువురు బీజేపీ శ్రేణులు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ శ్రేణులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్
- సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సన్నద్ధత పై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, జిల్లాల ఎన్నికల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల అవుతుందని, నవంబర్ 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణకు ఆర్‌ఓ కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్న్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని, ఒకే గడియారం ఉండాలన్నారు. వచ్చిన ప్రతీ నామినేషన్ వివరాలను ఆన్ లైన్ యాప్ లో నమోదు చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు, గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నామినేషన్ ప్రక్రియ ముగిసిన తరువా త అవసరమైన బ్యాలెట్ పేపర్ల తయారీ బ్యాలెట్ యూని ట్లు పోస్టల్ బ్యాలెట్స్ సిద్ధం చేసుకోవాలని, అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలన్నారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాల భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే సెక్టార్ అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు సిబ్బంది, అత్యవసర సేవల సిబ్బంది కి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచా తప్పకుండా అమలు చేయాలని, సి విజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని సూచించారు. ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపర చాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను 24 గంటల్లోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహిం చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తు ప్రణా ళికతో పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశే ఖర్, మాధురి, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికలవిభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గీతం లో రక్తదాన శిబిరం

- 180 యూనిట్ల రక్తాన్ని దానం చేసిన విద్యార్థులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవి ద్యాలయం, హైదరాబా ద్‌లోని ప్రైవేటీ విద్యార్థి విభాగం ఆధ్వ ర్యంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తలసేమియా టాస్క్ ఫోర్స్, హెచ్ డీఎఫ్ సి బ్యాంక్‌ల సహకారంతో విజయవంతంగా నిర్వహించి ఈ శిబిరంలో రక్తదా నం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడమే గాక, జీవితాలను రక్షించడంలో చూపే ప్రభావాన్ని తెలిపారు. 'రక్తం దానం చేయడం వల్ల పెద్ద మార్పు వస్తుందని, ఇతరులకు జీవితాన్ని బహుమతిగా ఇవ్వండి' అనే ఇతివృ త్తంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి విద్యార్థులు, సిబ్బంది నుంచి విశేష స్పందన లభించింది. సమాజానికి వారు చేస్తున్న సేవ, దాని ప్రాము ఖ్యతల గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ.. రక్తదాన శిబిరం నిర్వ హణలో చక్కెటి విద్యార్థులు చేస్తున్న కృషి, వారి చొరవలను అభినంది ంచా రు. స్వచ్ఛంద దాతలను ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడమే గాక క్రమం తప్పకుండా రక్తదానం చేయాల్సిన ఆవశ్యక తను వివరించారు. రక్తదానం వల్ల దాత, గ్రహీత ఇద్దరికీ కలిగే ప్రయోజ నాలను సంగారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి.వనజారెడ్డి తెలిపారు. 180 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్టు చెప్పారు. తాము సేకరించిన రక్తాన్ని ఎర్ర కణాలు, ప్లేట్‌లెట్లు, ప్లాస్మాగా వేరుచేసి నిర్దిష్ట పరిస్థితులలో అయా రోగులకు చికిత్స చేయడానికి వ్యక్తిగతంగా ఉపయోగించవచ్చని, పలువురి జీవితాలను కాపాడవచ్చన్నారు. హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ పాండురంగ విఠల్, డాక్టర్ కేఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కె. శైలేష్ కుమార్‌లు పాల్గొన్నారు.



ఖాదీ మహోత్సవ్..

గీతంలోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో 'ఖాదీ మహోత్సవం ఖాదీ, గ్రామీణ పరిశ్రమల, మండలి, ఎంఎస్ఎంఈ సహ కారంతో ఘనంగా నిర్వహించారు. యువ తను భారీ ఓకల్ ఫర్ లోకల్ పట్ల చైతన్యవ ంతం చేయడం, మన ఆర్థిక వ్యవస్థ, జీవావరణ శాస్త్రం, మహిళా సాధికా ాతకు నీటివల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం, ఖాదీ వస్తువులను కొనుగోలు చేసేలా యువతను ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహి ంచారు. కార్యక్రమంలో డీవీవీఎస్ఆర్ వర్మ, రెసిడెంట్ డైరెక్టర్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ సీవీ నాగేంద్రకుమార్, జియో సిరిల్, అసిస్టెంట్ డైరెక్టర్, స్టూడెంట్ లైఫ్, కేవీఐసీ, కేవీఐబీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో నివాసముండే శ్రీకాకులం వాసి కృష్ణ అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల కోసం వీవీఆర్ ఫౌండేషన్ తరుపున రూ.7,000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శేఖర్, సురేష్, పండు, కిరణ్, రాజు, బాలకృష్ణ, భీమ తదితరులు పాల్గొన్నారు.

ఐదేండ్లుగా ఎక్కడున్నావయ్యా?

- ఎమ్మెల్యేగా ప్రజాసేవలో, పరిపాలనలో విఫలం
- ప్రజలను ఓటు అడిగే హక్కు నీకు లేదు
- జగ్గారెడ్డిపై ఎర్రోళ్ల శ్రీనివాస్, చింతా ప్రభాకర్ విమర్శలు



నవతెలంగాణ-సదాశివపేట

ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజాసేవలో, పరిపాలనలో జగ్గారెడ్డి పూర్తిగా విఫలం అయ్యారని టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ విమర్శించారు. 'ఐదేండ్లుగా ఎక్కడున్నావయ్యా.. ప్రజా సేవలో, పరిపాలనలో పూర్తిగా విఫలం అయ్యావు. ప్రజలను ఓటు అడిగే హక్కు నీకు లేదు' అంటూ మండిపడ్డారు. మండలంలోని నాగ్సాన్పల్లి, నందికంది గ్రామాల్లో ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాగా గ్రామ గ్రామాన మహిళలు మంగళహారతులు, కార్యకర్తలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల కోసం ఎల్లప్పుడు ఆలోచించే వ్యక్తి చింతా ప్రభాకర్ అని ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. జగ్గారెడ్డి మతి లేని మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీశ్‌రావు గోటికి కూడా జగ్గారెడ్డి సరిపోడని ఫైర్ అయ్యారు. ఐదేండ్లలో జగ్గారెడ్డి సంగారెడ్డికి ఎన్నిసార్లు వచ్చాడో, ఎన్నిసార్లు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నాడో.. సంగారెడ్డికి ఎన్ని నిధులు తెచ్చారో అనే అంశాలపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. అనంతరం చింతా ప్రభా కర్ మాట్లాడుతూ.. గ్రామస్తుల మద్దతు, ఆశీర్వాదం ఎల్లప్పుడు తనకే ఉంటుందన్నారు. నిండు మనస్సుతో ఆశీర్వదించి.. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మన భిన్ ఫౌండేషన్ చైర్మెన్ ముఖీమ్, డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, పార్టీ మండలాధ్యక్షులు ఆంజనేయులు, నందికంది సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ సునీల్, నాగ్సాన్పల్లి సర్పంచ్ లక్ష్మీ చంద్ర శేకర్, ఉపసర్పంచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ కృషి



నవతెలంగాణ-జహీరాబాద్

స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ భవన నిర్మాణ రంగంలోని కార్మికుల సంక్షేమానికి అనేక నూతన పథకాలు ప్రవేశపెట్టారని కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ రాములు అన్నారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల కుటుంబాల యోగక్షేమాల గురించి ఓ తండ్రిలాగా కేసీఆర్ ఆలోచిస్తారన్నారు. వాటిన్నింటినీ దృష్టిలో పెట్టుకుని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతును స్తున్నదన్నారు. ఈ మేరకు మాణిక్‌రావుకు తమ మద్దతును తెలియజేస్తూ.. సీనియర్ నాయకుడు నామ రవికిరణ్ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రి సంఘం సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు, ఎన్నికల కోఆర్డినేటర్ దేవి ప్రసాద్, కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్మిక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి యాద య్య, ఉపాధ్యక్షులు సుధాకర్‌తోపాటు 50 మంది సభ్యులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజీ పట్టణ అధ్యక్షుడు యాకూబ్, పట్టణ అధ్యక్షుడు శివప్ప,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.


కార్మికుల సమస్యలు పార్టీల మేనిఫెస్టోలో చేర్చాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కార్మికుల సమస్యలను వివిధ పార్టీలు వారి మేనిఫెస్టోలో పెట్టి.. వాటి పరిష్కారానికి హామీ ఇవ్వాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సంగారెడ్డిలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కే. నరసింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి. ప్రసాద్ మాట్లాడుతూ.. సంగారెడ్డి పారిశ్రామిక జిల్లా అయినప్పటికీ.. నేటికీ ఇక్కడి కార్మికులకు కనీస వేతనాలు లేవన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వడంతో పాటు.. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలని, సంఘటిత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల మిగతా సమస్యలు ఆయా పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్మికుల బాగోగులు, మెరుగైన జీవనం కోసం తాము అధికారులకు వస్తే ఏం చేస్తామనే విషయాన్ని అన్ని పార్టీలు ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గడువు లోపు పీఆర్సీ ఫైనల్ చేయాలని కోరారు. స్కీం వర్కర్లకు సామాజిక భద్రత చట్టాలను అమలు చేసేలా నిర్ణయం ప్రకటించాలన్నారు. స్థానిక సంస్థల్లో పని చేసే గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులు వేతనాలు పెంచడం ఉద్యోగ భద్రత కల్పించడం అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర శాసన చేయడం వారికి పెన్షన్ నెలకు రూ.7000 చెల్లించడం చెప్పాలన్నారు. మూసివేసిన పరిశ్రమలను తెరిపించడం, సంఘటితంగా కార్మికులకు బోనస్ చెల్లిస్తున్నట్లే కాంట్రాక్ట్ కార్మికులందరికీ బోనస్ చెల్లించే విధంగా తదితర అంశాలను మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వంద పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని పారిశ్రామిక ప్రాంతంలో వంటిలిలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, నాయకులు బాబురావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ ఉజ్వల్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయన స్వగృహానికి వెళ్లి కేక్ కట్ చేసి పూల మాలతో సన్మానించారు. ఉజ్వల్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అని.. ఆయన గెలుపు ఖాయమని నినా దాలు చేశారు. బాణసంచా పేల్చి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు రాములు, రాజు, నాయకులు నరసింహారెడ్డి, రాజు, అశోక్ కుమార్, నర్సింలు, మల్లారెడ్డి, మోహన్, చంద్రకాంత్ ,నరసింహారెడ్డి, జై సింహ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ కనకదుర్గ ఆలయంలో కాంగ్రెస్ నాయకుల పూజలు



నవతెలంగాణ-జోగిపేట

2023 సాధారణ ఎన్నికల్లో అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ విజయం సాధించాలని కోరుకుంటూ జోగిపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం విజయవాడ కనక దుర్గమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తమ నాయకుడు భారీ మెజార్టీతో గెలుపొందాలని అమ్మవారిని వేడుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగిపేట పట్టణ కాంగ్రెస్ నాయకులు చిట్యాల మధు, ఉలువల రాజు, సతీష్, రాజశేఖర్, శరత్ బాబు, భాస్కర్, కృష్ణ, అనిల్ కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

భూపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ప్లకార్డులు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ పట్టణంలో సోమవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో.. ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని యువకులు ప్లకార్డులు ప్రదర్శించారు.



కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి సంగమేశ్వర్..

బీజేపీ రాష్ట్ర నాయకులు సంగమే శ్వర్‌రెడ్డి ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే అభ్యర్థి మహా రెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

కోహిర్ తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-జహీరాబాద్



విధి నిర్వాణలో కోహిర్ తహసీల్దార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.రాంచందర్ సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోహిర్ మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల సర్వేనెంబర్ 81లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలకు ధరణి వచ్చిన నాటి నుండి కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వకపోవడం లేదన్నారు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని పలుసార్లు తహసీల్దార్, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్‌లకు వినతి పత్రాలు కూడా ఇచ్చామన్నారు. అయినప్పటికీ ఫలితంలేకపోయిందన్నారు. దీన్ని నిరసిస్తూ గత నెలలో రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాగా.. స్పందించిన జిల్లా అధికారులు వెంటనే సంబంధిత ఫైల్‌ను కలెక్టర్‌కు పంపించాలని ఆదేశించారన్నారు. అయినప్పటికీ కోహిర తహసీల్దార్ స్పందించడం లేదన్నారు. కాబట్టి వెంటనే ఆర్డీఓ స్పందించి.. ఆన్లైన్ నుంచి డౌన్లోడ్ చేసుకోవడానికి సిబ్బందిని నియమించి కలెక్టర్ కార్యాలయానికి ఫైల్‌లు పంపించాలన్నారు. లేని యెడల రాస్తారోకో, నిరసన ప్రదర్శనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మచ్చేందర్, కుద్బోదిన్, దేవయ్య, లక్ష్మయ్య, మొగులయ్య, రాములు, రామయ్య లక్ష్మయ్య మోసయ్య, దేవయ్య ,అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

మేడికుంద శివారులో పులి సంచారం?



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని మేడికుంద గ్రామ శివారులో పులి సంచరిస్తున్నదనే పుకారు సోమవారం కలకలం రేపింది. గ్రామ శివారులోని రామ్‌చందర్ అనే రైతు పొలంలో నాగరాజు అనే వ్యక్తి సోమవారం వ్యవసాయ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో అతనికి కొంతదూరంలో పులి తిరుగుతున్నట్టు కనిపించి.. హుటాహుటిన గ్రామంలోకి పరిగెత్తి పలువురికి తెలిపాడు. వారందరూ వెళ్లి చూడగా అక్కడ ఏమి కనిపించలేదు. దాంతో అటవీ శాఖ అధికారులకు సమాచా రాన్ని చేరవేయగా.. డిప్యూటీ రేంజ్ అధికారి వేణుగోపాల్, బీట్ ఆఫీసర్ చంద్రప్రకాష్‌తో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీ లించారు. కాగా అక్కడ పులికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు దొరక లేదని.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అయినప్పటికీ జాగ్రత్తగా ఉండాలన్నారు.

కడుపునొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-ఝరాసంగం

కడుపునొప్పి భరించలేక బావిలో దూకి ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన ఝరాసంగం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఝరాసంగం ఏఎస్ఐ ఎం. మల్లేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన బిడకన్నే సునీత(34) అనే మహిళ కొంతకాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్నది. ఈ క్రమంలో కడుపు నొప్పి భరించలేక సోమవారం ఉదయం 4:00 ప్రాంతంలో కొల్లూరు గ్రామ శివారులోని వ్యవసాయ బావి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు ఉన్నారు. మృతురాలి తల్లిదండ్రులైన నాగమ్మ, రామయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్టు ఏఎస్ఐ తెలిపారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

బీఆర్ఎస్ పటాన్చెరు అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి మద్దతుగా జెడ్పీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, జిన్నారం వెంకటేశం గౌడ్ యువ నాయకులు గూడెం విక్రమ్ రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డిల బృందం స్థానిక ప్రజాప్రతినిధులు మండల పరిధిలోని జంగంపేట, వావిలాల్,కాజీపల్లి గ్రామాల్లో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరోమారు మహిపాలొడ్డిని ఆశీర్వదించి.. అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

ఎంపీపై దాడి హేయనీయం





నవతెలంగాణ-సంగారెడ్డి,జహీరాబాద్,పటాన్‌చెరు

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడటాన్ని పలువురు ప్రముఖులు ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు పాల్పడటం హేయమన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జహీరాబాద్‌లో టీఎస్ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై.నరోత్తం, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఎన్నికల ఇంఛార్జి దేవీప్రసాద్‌లతో కలిసి ఎమ్మెల్యే మాణిక్‌రావు, అలాగే ఓ ప్రకటనలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ..



కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడి వెనుక కారణాలు వెలికితీయాలన్నారు. దాడి వెనుక రాజకీయ కుట్ర కోణం ఉన్నదని అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో సూటిగా ఎదుర్కొనే దమ్ము లేక ఇలాంటి పనులు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థకు పెను సవాలు అన్నారు. సంగారెడ్డిలో బీఆర్ఎస్ సంగారెడ్డి అభ్యర్థి చింతా ప్రభాకర్, ఆత్మకూరు నాగేష్, ప్రేమానందం, జహీరాబాద్‌లో సీడిసి చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ మంకల్ సుభాష్, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, జెడ్పీటీసీ వినీల నరేష్ తదితరులు ఉన్నారు.

పట్టాలిచ్చే వరకూ.. ప్రచారానికి రావొద్దు

- మాదాపూర్ గ్రామ రైతుల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-కొండాపూర్



తమ భూ సమస్యలు పరిష్కరించి పట్టాలిచ్చేంత వరకు.. తమ గ్రామానికి ఎవరూ కూడా ప్రచారానికి రావొద్దని మాదాపూర్ గ్రామ రైతులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఎన్నిసార్లు తమ సమస్య గురించి వివరించినా అధికారులు స్పందించడం లేదని.. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. కాగా సోమవారం మాదాపూర్ రైతులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.యాదవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2005లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా మాందాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 22లో గల ప్రభుత్వ భూమిలో ప్రతీ కుటుంబానికి 20 గుంటలు, ఒక ఎకరా చొప్పున ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. అయితే 2018లో కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూప్రక్షాళన పేరుతో ఇక్కడి రైతుల పట్టాపాస్ పుస్తకాలు నిలిపివేశారన్నారు. దాంతో గత రెండు మూడేండ్లుగా తహసీల్దార్, కలెక్టర్ ఆఫీసులకు చుట్టూ తిరుగుతున్నారని.. అయినప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కూడా రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నా రు. కాబట్టి ఇకనైనా ఇక్కడి రైతుల బాధన అర్థం చేసుకుని.. వారి భూ సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతరమే గ్రామంలో ప్రచారానికి రావాలన్నారు. ఇప్పుడున్న నాయ కులు తమ వద్దకు రావాలనుకుంటే.. మొదట తమ భూసమస్యను పరిష్కరించాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తూ.. ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, రైతులు అమూర్తమ్మ, శాంతమ్మ, ఏసమ్మ సుజాత, మరియమ్మ, చంద్రయ్య, రామయ్య, ఆనందం పాల్గొన్నారు.

ఎంపీపై దాడిని నిరసిస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో



నవతెలంగాణ-నార్సింగి

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడిని నిరసిస్తూ నార్సింగి పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం భారీర్యాలీ నిర్వహించారు. వ్యాపార సముదాయాలను మూయించారు. అనంతరం జాతీయ రహదారి 44పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. పోలీసులు సముదాయించి విరమింపజేశారు. అనంతరం గ్రామ రహదారిపై నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలలో శాంతియుతంగా ప్రచారం చేసుకునే హక్కు అందరికీ ఉందని, శాంతియుతంగా ఉన్న దుబ్బాక నియోజ కవర్గంలో అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారన్నారు. అందరినీ ఆప్యాయతగా దగ్గర తీసుకునే ప్రభాకర్ రెడ్డికి ప్రజల్లో లభిస్తున్న ఆదరణను ఓర్వలేక, యాభై వేల పైచిలుకు మెజారిటీ తో గెలుస్తారని పసిగట్టిన విపక్షాలు భౌతిక దాడికి దిగడం పిరికిపంద చర్య అని మండిపడ్డారు. దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఎంపీపీ సబిత రవీందర్, పార్టీ మండలాధ్యక్షుడు మైలారం బాబు, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ మల్లేష్ గౌడ్, రైతు బంధు అధ్యక్షుడు ఎన్నం లింగా రెడ్డి, పాక్స్ డైరెక్టర్ శంకర్ గౌడ్, పెద్ద తాండా పార్టీ అధ్యక్షుడు బాషా నాయక్, వార్డు సభ్యులు ఫరీద్, జీవన్, గణేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

నవతెలంగాణ-సదాశివపేట

భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతిని పురస్కరించుకుని సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యాతా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా కే.అనూరాధ మాట్లాడుతూ.. అనేకమంది అధ్యాపకులు భారత ఎన్నికల శిక్షణాతరగతులకు హాజరవుతున్న నేపథ్యంలో సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఒకటి మరియు రెండో విభాగాల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను నిర్వహించినట్టు తెలిపారు. దేశ ఐక్యతను పెంపొందించడం మరియు భారతదేశ చరిత్రకు సర్దార్ వల్లభాయ్ పటేల్



చేసిన కృషి గురించి అవగాహన కల్పించడమే ఈ వేడుక ప్రధాన లక్ష్యమని జాతీయ సేవాపథక ఒకటి మరియు రెండవ విభాగాల సమన్వయ కర్తలు డా డి.పద్మ, శ్రీ వినయ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో దేశ సమగ్రతను పరిరక్షిస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.



ఇండియన్ ఆర్మీకి ఓడీఎఫ్ నుంచి యుద్ధ ట్యాంకర్లు అందజేత

నవతెలంగాణ-కంది

మండలంలోని ఎద్దు మైలారం గ్రామ శివారులో గల మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో తయారు చేసిన సీసీపీటీ(క్యారియర్ కమాండ్ పోస్ట్ ట్రాక్ట్) అనే రెండు యుద్ద ట్యాంకర్‌లను సీజీఎం సుధాకర్ సోమవారంఇండియన్ ఆర్మీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేకిన్ ఇండియాలో భాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో అనేక రక్షణ ఉత్పత్తులను ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేస్తోందన్నారు. మారుతున్న అవసరాలకు అనుగుణంగా తాజాగా క్యారియర్ కమాండ్ పోస్ట్ ట్రాక్ట్(సీసీపీటీ) వాహనాన్ని రూపొందించామన్నారు. వివిధ భూభాగాలు, వాతావరణ పరిస్థితులలో ప్రభావవంతంగా పని చేయగలదన్నారు. ఈ కార్యక్రమంలో ఔట్ స్టాండింగ్ సైంటిస్టులు రాజేష్ కుమార్, బలమురగన్ తదితరులు పాల్గొన్నారు.



రిజర్వేషన్ల రక్షణకు దేశవ్యాప్త ఉద్యమం

నవతెలంగాణ-సదాశివపేట

రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం దేశ వ్యాప్త పోరాటం చేపట్టనున్నట్టు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ తెలిపారు. ఈ మేరకు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆధ్వర్యంలో సదాశివపేట మండలంలోని తంగడపల్లి గ్రామంలో సోమవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాస్వామ్య హక్కులు హరించబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం స్థానంలో మనువాదన్ని ముందుకు తీసుకువస్తున్నారని విమర్శిం చారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ.. ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహిస్తూ దేశ సంపదనంతా కొద్ది మంది వ్యక్తులకు అప్పనంగా అప్పగిస్తున్నారన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు, మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, లైంగిక దాడులు జరుగుతున్నాయన్నారు. అలాగే తెలంగాణలో ప్రతీ దళిత కుటుంబానికి 125 గజాల స్థలం ఇవ్వాలని.. ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కౌలు రైతులందరికీ హక్కులు కల్పించాలన్నారు. వీటితోపాటు పలు సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 4న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని.. ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండలాధ్యక్షులు టీ. మల్లేశం, గ్రామ యువకులు బందయ్య, సురేష్ పవన్, శ్రీకాంత్, చింటూ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కంది

మండలంలోని చిధ్రుప్ప గ్రామానికి చెందిన దుండ్ర మల్లేశం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం పట్నం మాణిక్యం ఫౌండేషన్ దృష్టికి రాగా.. సోమవారం పట్నం రవితేజ, బీఆర్ఎస్ యువ నాయకులు వెంటనే స్పందించి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. తమవంతుగా ఆర్థిక సాయం అందజేశారు.

బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శిగా రంగదాం భాను



నవతెలంగాణ-నంగునూరు

బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీ కార్యదర్శిగా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగదాం భాను నియమించబడ్డారు. నంగునూరు మండ లంలో ఇంతకుముందు మండల అధ్యక్షులుగా పని చేశారు. తనను నియమించిన సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు పుల్లూరు ఉమేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

మృతురాలు కుటుంబానికి సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన బ్యాగరి మల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. సోమవారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 5 వేలు అర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, గణేష్ ,తాడేం బాబు ,స్వామి, ప్రకాష్,తదితరులున్నారు


వాష్ రూమ్ లేక అవస్థలు

నవతెలంగాణ-గజ్వేల్



అంగన్వాడి కేంద్రాలలో సరైనటువంటి వాష్ రూమ్ లేక అవస్థలు పడుతున్న అంగన్వాడి సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని సోమవారం అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన సందర్భంగా డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ మండలంలో అంగన్వాడి కేంద్రాలలో ప్రహరీ గోడ లేక వాష్ రూమ్ లేక వాటర్ లేక ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితిని మేం గమనించడం జరిగిందన్నారు. వాష్ రూం లేకపోవడంతో పొద్దున్నుంచి 4 గంటల వరకు ఇంటికి వెళ్ళే వరకు వాష్ రూం కు వెళ్ళకపోవడంతో హెల్త్ పరమైన అనేక సమస్యలు రావటం జరుగుతందనే విషయాన్ని చెప్పడం జరిగిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఇటువంటి సమస్యలను పరిష్కరించాలని మౌలికమైనటువంటి సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు, సిబ్బందికి న్యాయం చేయాలని కోరారు. జిల్లాలో ప్రహరీ గోడ లేకపోవడం వలన స్కూల్లోకి పాములు తేళ్ళు, కుక్కలు, పందులు రావడంతో పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నటువంటి పరిస్థితి ఉన్నందున ప్రభుత్వం స్పందించి వీటిని పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

మృతుల కుటుంబాలకు సాయం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలోని జై భీమ్ నగర్ లో ఇటీవలే కర్నే నరేష్ మరియు ఇప్పలక్ష్మి నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఅరెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 50 కిలోల సన్న బియ్యం అందిస్తూ ఆర్థిక సాయం అందజేశారు. వర్డ్ సభ్యులు మచ్చ గణేష్, గ్రామ శాఖ ఉప అధ్యక్షుడు గడ్డం కనకయ్య, అలీమ్, జహంగీర్, బషీర్, ఇస్మాయిల్, ఖాజాపాష, అడ్డు, కొండయ్య, మచ్చ నర్సయ్య, మచ్చ యాదయ్య, మచ్చ చంద్రయ్య, గడ్డం ఉపేందర్, మచ్చ అశోక్, యువనాయకులు గడ్డం నవీన్,తుర్కపల్లి అరుణ్, డప్పు సాయి, మచ్చ నవీన్, మచ్చ బాబు, భూపాల్, రవి, కుమార్ తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్‌కు లక్ష మెజార్టీ తీసుకొస్తాం

నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ శాసన సభ ఎన్నికల్లో మూడవసారి పోటీ చేస్తున్నందుకు లక్ష మెజార్టీ తీసుకురావాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సోమవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజ్వేల్ మండలం మాజీ సర్పంచుల ఫోరం సభ్యులు మంత్రి హరీష్ రావును కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి ఏ స్థాయిలో జరిగిందో ఎవరు ఊహించలేమని వచ్చే ఎన్నికల్లో మూడోసారి కూడా ముఖ్యమంత్రి గజ్వేల్ నుంచి పోటీ చేసి హాట్రిక్ సాధించాలని లక్ష్యంతో ముందుకు దూసుకుపోతున్నామన్నారు. మాజీ సర్పంచులు ఎన్నికల ప్రచారంలో పాల్గొని సీఎం కేసీఆర్ కు లక్ష మెజార్టీ తీసుకురావడానికి నడుము బిగించాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో అనేక గ్రామాల నుంచి ఇప్పటికే వందలాది ఏకగ్రీవ తీర్మానాలు వచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ సర్పంచులు నాగిరెడ్డి, బాలమని, కొమురయ్య, సత్యనారాయణ, దుర్గా రెడ్డి, శ్రీశైలం,



అశోక్, రాజా గౌడ్, రామ్ రెడ్డి, రాములు, మల్లికార్జున్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం.కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఇంటిలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గం లో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రావని సీఎం కేసీఆర్ కు భారీ మెజార్టీ వస్తుందన్నారు. గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటే ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి అని ప్రజలకు తెలుసు అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా మూడోసారి అధికారం భారత రాష్ట్ర సమితి పార్టీ దేని



అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తిరిగి అధికారం తీసుకొస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి విజయం సాధించి అధికార పగ్గాలు చేపడతారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటలు మాత్రమే చెప్తుందని కెసిఆర్ హామీలు ఇవ్వని పథకాలు కూడా ప్రవేశపెట్టి దేశంలో ఇప్పుడు గొప్ప నాయకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. రైతు బీమా రైతు బంధు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, ఇంకా అనేక పథకాలు రాబోతున్నాయి అన్నారు. అన్ని సామాజిక వర్గాలకు భవనాలతో పాటు ప్రత్యేక నిధిని ముఖ్యమంత్రి ప్రకటిస్తున్నారన్నారు. గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ప్రతి కార్యకర్త సీఎం కేసీఆర్ గెలుపుకు నడుం బిగిస్తున్నట్లు ఆయన చెప్పారు గజ్వేల్ నియోజకవర్గంలో ఉమ్మడి ఏడు మండలాల్లో ప్రచారం ముమ్మరంగా చేస్తున్న మన్నారు.

రాష్ట్రంలో వయో సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలి

- సీనియర్ సిటిజన్స్ డిమాండ్

నవతెలంగాణ-చేగుంట

తెలంగాణ రాష్ట్రంలో వయో సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని సీనియర్ సిటిజన్స్ డిమాండ్ చేశారు. చేగుంట పట్టణ కేంద్రం విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధానమంత్రికి కి ఉత్తరాలు రాశారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో ఉడెకర్ ఏర్పాటు చేయాలి, ఆర్టీసీ బస్సులో 50% వృద్ధులకు రాయితీ కల్పించాలి, రాష్ట్ర రాజధానిలో సీనియర్ సిటిజన్స్ భవనం ఏర్పాటు చేయాలి, కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేయాలని అన్నారు.



నరేంద్ర మోడీ వృద్ధులకు రైల్వేలలో 50 శాతం రాయితీ కల్పించాలి, ఆదాయపన్ను మినహాయించాలని, 2019 పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బిల్లులో వయోవృద్ధుల సంక్షేమం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరంలో అధ్యక్షులు వరగంటి నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ మాణిక్యం, కార్యదర్శి చిందం మైపాల్, తాళ్లపల్లి రాజేశ్వర్, సూర్య ప్రకాష్, లక్ష్మణ్, యాదగిరి, సత్యనారాయణ, రమేష్, సాయిలు, పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్,గ్రామంలో ఉల్లెంగల దామయ్య, రేబర్తి గ్రామానికి చెందిన వజ్జల్లా రామయ్య, లు మృతి చెందడంతో మృతుల కుటుంబాలను జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి,ఆదేశాల మేరకు మద్దూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, మాజీ సర్పంచులు మేక మల్లేశం,శివయ్య గౌడ్,మండల నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం,లు పరామర్శించి వారికి అండగా ఉంటామని తెలిపారు,ఈ కార్యక్రమంలో పుల్లూరి రాజు,గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చల శ్రీనివాస్, దొంతి రాజిరెడ్డి,ఊట్ల శ్రీధర్ రెడ్డి,సుంకోజు శ్రీశైలం, రాజు, చింతల శ్రీనివాస్, బచ్చల శ్రీకాంత్, చిగుళ్ళ రాములు, వీరేందర్ పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో అల్పాహారం

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుండి పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం మధ్యాహ్న భోజనం అందించడం సంతోషకర విషయమని ప్రతి విద్యార్థిని తల్లిదండ్రులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య



పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ బాగులు, దాత పంజా మహేందర్, పంజా బాబు, ఉపాధ్యాయులు నర్సింలు, అరుణ, వినోద్, శ్వేత, పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

నవతెలంగాణ- చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో మంగళవారం శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రి వారి ఉచిత నేత్ర వైద్య శిబిరం సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. క్యాటరాక్స్ చికిత్స, డయాబెటిక్ రెటినోపతి రెటీనా చికిత్స, గ్లాకోమా చికిత్స, నిర్వహించబడతాయని ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు, మెదక్ రోడ్లో విశ్రాంత ఉద్యోగస్తుల భవనంలో ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరం



నిర్వహించబడుతుంది. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సిటిజన్స్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ అధ్యక్షులు వరగంటి నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ మాణిక్యం, కార్యదర్శి మైపాల్, నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్, సూర్య ప్రకాష్ ,లక్ష్మణ్ ,యాదగిరి, సత్యనారాయణ, రమేష్, సాయిలు, తదితరు పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

- హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్

నవతెలంగాణ-కోహెడ

హుస్నాబాద్ నియోజవర్గ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చెసేందుకు కృషిచేస్తానని ప్రజలు ఆశీర్వదించాలని హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పరివేద, నకిరెకొమ్ముల, శ్రీరాములపల్లి, తీగలకుంటపల్లి, గొట్లమిట్ట, నారాయణపూర్, విజయనగర్‌కాలనీ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రజలు, నాయకులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదల కుటుంబాలలో వెలుగులు నింపాయని ఆ పథకాలే బీఆర్ఎస్ గెలుపుకు బాటలు వేస్తాయన్నారు. మండల అభివృద్ధికి గడిచిన రెండు సంవత్సరాలలో నిధులు మంజూరి చేసి మండల అభివృద్ధికి సహాకరించానన్నారు. శ్రీరాములపల్లికి చెందిన బీజేపీ మండల నాయకుడు ఉప్పరపల్లి అరుణ్, గొట్లమిట్ట గ్రామ ఉపసర్పంచ్ శేఖర్, వార్డ్ మెంబర్ కందుకూరి లచ్చవ్వ, మండల బిజెపి నాయకులు అనిల్, రవి ,సాయి, కిరణ్, వినోద్, రాజు, కందుకూరి లింగం, భాస్కర్‌లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, పార్టీ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, ప్యాక్స్ చైర్మన్ పెర్యాల దెవేందర్‌రావు, గ్రామశాఖ అధ్యక్షుడు వట్టిపల్లి రవీందర్‌రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

వాహన తనిఖీల్లో పట్టుబడిన రూ.2.15 లక్షలు

నవతెలంగాణ-బెజ్జంకి: ఎన్నికల ప్రవర్తన నియమావళిలో బాగంగా చేపట్టిన వాహన తనిఖీల్లో ఎలాంటి అధారాల్లేని రూ.2.15 లక్షల నగదు పట్టుబడినట్టు ఎస్ఐ నరేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ముత్తన్నపేట క్రాసింగ్ వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో ముగ్గురు వ్యక్తుల వద్ద నుంచి పట్టుబడిన నగదును స్వాధీనం చేసుకుని మానకొండూర్ నియోజకవర్గ ఎన్నికల తనిఖీ అధికారులకు అందజేసినట్టు ఎస్ఐ తెలిపారు. తనిఖీల్లో పోలీసులు బాలరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



న్యాల్కల్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-న్యాల్‌కల్



న్యాల్కల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మాణిక్‌రావు సోమవారం ప్రారంభించారు. అనంతరం ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు టపాకాయలు కాలుస్తూ, డప్పు చప్పుల మధ్య ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, ఎన్నికల ఇంచార్జ్ దేవి ప్రసాద్, చైర్మన్లు తన్వీర్, ఉమకాంత్ పాటిల్, ఎంపీపీ అంజమ్మ, జెడ్పీటీసీ స్వప్న భాస్కర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్, స్థానిక సర్పంచ్ శివ శంకరయ్య స్వామి, ముఖ్య నాయకులు గుంజేటి చంద్రప్ప, నరసింహారెడ్డి, పాండు రంగారావు పాటిల్, ప్రవీణ్, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపై దాడికి నిరసనగా దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-తొగుట

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడికి నిరసనగా సోమవారం వెంకట్రావుపేటలో యువకులు నిరసన వ్యక్తం చేసి బీజేపీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా దాడులకు దిగడం సరికాదన్నారు.

ఢిల్లీకి చేరిన బెజ్జంకి మండల మట్టి

నవతెలంగాణ-బెజ్జంకి



మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో బెజ్జంకి మండల మట్టి భారత దేశ రాజధాని ఢిల్లీకి చేరింది. కేంద్రం ప్రభుత్వం నిర్వహిస్తున్న భారతదేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో 'ఆజాదికా అమృత్ మహోత్సవ్' లో భాగంగా మేరా మట్టి మేరా దేశ్ ముగింపు వేడుకల కార్యక్రమానికి మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామానికి చెందిన సోరుపాక అనిల్ కుమార్ ఎంపికై మండల మట్టిని సోమవారం ఢిల్లీకి చేర్చాడు. దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు వేడుకలకు అనిల్ హాజరవ్వడంపై డీపీఓ దేవకి దేవి, ఎంపీడీఓ దమ్మని రాము, జిల్లా నెహ్రూ యువ కేంద్రం యువజనాధికారి రంజిత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన



నవతెలంగాణ-రాయపోల్

నిత్యం నిరుపేదలు, అనాథలు, వృద్ధులకు చేదోడువాదోడుగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేసే సంఘ సేవకురాలు సామాజిక కార్యకర్తకు న్యాయం కోసం రాష్ట్ర మహిళా కమిషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయడం జరిగిందని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు. సోమవారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ కార్యాలయంలో సంఘ సేవకురాలు కించపరిచిన బీజేపీ కార్యకర్త పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సామాజిక ప్రజా సేవ కార్యక్రమాలు నిర్వహించే సామాజిక సేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్‌పై సోషల్ మీడియాలో అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన కొత్తింద్ల సత్యంను పోలీసులు ఎందుకు అరెస్టు చేయడం లేదని, కేసు నమోదు చేసి 12 రోజులు గడుస్తున్నప్పటికీ కూడా నిందితుడు ఎందుకు అరెస్టు చేయలేదో పోలీసులు తెలియజేయాలన్నారు. కోర్టులు, పోలీసులు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటనలు ఇస్తున్నారు. కానీ అలాంటి దుర్ఘటనలు జరిగితే మాత్రం ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. వెంటనే నిందితుడు అరెస్టు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ బిజెపి అభ్యర్థిగా మంజులా రెడ్డికి అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎన్నో కుటుంబాలలో వెలుగును నింపిన హుస్నాబాద్ నియోజకవర్గ సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులా రెడ్డి కి హుస్నాబాద్ బీజేపీ నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. సోమవారం హుస్నాబాద్‌లో విలేకరుల సమావేశంలో మంజులక్క మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎందరో యువకులకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో పొన్నాల అశోక్, సూదుల సురేష్,కళ్యాణ్, శ్రవణ్ రెడ్డి,ప్రవీణ్, మహేష్, కిరణ్, మహేష్, శ్రీకాంత్, సందీప్, శ్రీకాంత్, అజయ్, రాజు, సందీప్, రాజేష్ ,మనీష్, రమేష్, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఐకెపి సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



దుబ్బాక మండలంలోని పలు గ్రామాల్లో సెర్ప్ ఐకెపి మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయుటకై కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎంపీడీవో భాస్కర శర్మ, సిఐ కృష్ణ, ఎస్సై గంగరాజు, ఏపిఎం డాకయ్య సందర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర శర్మ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం సీఐ కృష్ణ మాట్లాడుతూ రైతులందరూ సమన్వయంతో వరి ధాన్యాన్ని మిల్లులకు పంపించే విధంగా సహకరించాలని ధాన్యాన్ని కల్లాలలో ఆరబెట్టలని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని పేర్కొన్నారు. ఎస్సై గంగరాజు మాట్లాడుతూ రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అలాంటి ఘటనలు జరగకుండా రైతులు తగిన జాగ్రత్తలు పాటించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రం వద్దనే ధాన్యాన్ని ఎండబెట్టుకుని అమ్ముకోవాలని లేనిచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు పి.ఆనందం, డి.నర్సింలు, టీ.వరుశురాములు, పరశురాములు, ఏఈఓ సురేందర్, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, వివోఏలు, కొనుగోలు కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు దుబ్బాక బంద్‌కి బీఆర్ఎస్ పిలుపు

- ఓర్వలేకనే బీఆర్ఎస్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిపై దాడులు
- బీజేపీ, కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్

నవతెలంగాణ-దుబ్బాక, దుబ్బాకరూరల్



బీఆర్ఎస్ మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై హత్య యత్నం జరిగిన సంఘటన అందరికీ తెలిసిందే. ఐతే తమ నాయకుడిపై జరిగిన దాడిలో బీజేపీ నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని సోమవారం దుబ్బాక పట్టణంలోని పురవీధుల గుండా మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు నిరసనలు వ్యక్తం చేస్తూ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూమ్ రెడ్డి, కౌన్సిలర్లు ఆస యాదగిరి, స్వామితో పాటు బీఆర్ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ ఎన్ని కుట్రలు, దాడులు చేసిన దుబ్బాకలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం. ప్రజల్లో ప్రభాకరన్నకు వస్తున్న మంచి పేరు తట్టుకోలేక కొంత మంది మా నాయకుడిపై హత్య ప్రయత్నం చేయించారు. ఇదేం ప్రజా స్వామ్యం బీజేపీ, కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.కార్యక్రమంలో దుబ్బాక పురపాలక సంఘం సభ్యులు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఎంపీ ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నంపై రాస్తారోకో

- రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి

నవతెలంగాణ-రాయపోల్



మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని నిందితుడిని కఠినంగా శిక్షించాలని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులను ఉపేక్షించరాదని రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షులు తీగుళ్ల స్వామి, రైతుబంధు గ్రామ అధ్యక్షులు నరసింహారెడ్డి, వడ్డేపల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పెయింటర్ రవి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడికి నిరసనగా రాస్తారోకో నిర్వహించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలలో పోటీ చేసి ప్రజాస్వామ్యబద్ధంగా గెలుపొందాలి తప్ప దాడులు, హత్యలు చేసి గెలుపొందకూడదన్నారు. రఘు నందన్‌రావు ఇలాంటి చర్యలకు పాల్పడితే నియోజకవర్గంలో ఎక్కడ ఎక్కడ అడ్డుకొని తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకొని మళ్ళీ ప్రజల మధ్యన తిరగాలని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు స్వామి, మాజీ ఏఎంసి డైరెక్టర్ రాజు, రాంపల్లి సతీష్, జీవన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఇస్తారీ, స్వామి, అశోక్, శివకుమార్,అజయ్, బాలకృష్ణ,రాంపల్లి స్వామి,(శ్రీకాంత్, నవీన్, ఇషాక్, ప్రశాంత్ సుధాకర్ సందీప్ రెడ్డి ఆంజనేయులు స్వామి దేశమంత రెడ్డి,మంజూరు,నాగరాజు, వంశీ, పంబాల భాను,శ్రీనివాస్,స్వామి,అశోక్, ప్రభాకర్, రఫీ, భూపాల్‌రెడ్డి, అయ్యగాల రవి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలు

నవతెలంగాణ-తొగుట



దుబ్బాక ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించనున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. సోమవారం ప్రభాకర్ రెడ్డి మీద కత్తి పోటు దాడి తెలియగానే పార్టీ శ్రేణులతో కలిసి యశోదా ఆసుపత్రికి తరలి వెళ్లా రు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వా మ్య వ్యవస్థలో శాంతి యుత వాతావరణంలో ఎన్నికల్లో ముందుకు సాగుతుంటే, ఓర్వలేక ప్రతి పక్ష నాయకులు కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారన్నారని మండిపడ్డారు.దాడికి పాల్పడిన దుండగుడు చెప్యాల కు చెందిన రాజు బీజేపీ, కాంగ్రెస్,పార్టీలలో పనిచే చేశారని ఆరోపించారు. ఎంపీ పై హత్యాయత్నం కు నిరసనగా, పార్టీ పిలుపు మేరకు రేపు మంగళవా రం ఉదయం 11 గంటలకు అన్ని గ్రామాల్లో, మండల కేంద్రంలో బంద్ కార్యక్రమం నిర్వహించి,నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాసి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ దోమల కొమురయ్యకంది రాంరెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోధనం కనకయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరి మల్లా రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, మండలంలోని సర్పంచ్ లు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు హాజరయ్యారు.



విద్యార్థి పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటిన తల్లిదండ్రులు

నవతెలంగాణ-మర్కుక్

తమ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న చేబర్తి గ్రామానికి చెందిన ఎన్.వర్షిణి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం హర్షనీయమని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓంకార్ రాధకృష్ణ అన్నారు. విద్యార్థిని వర్షిణి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. అనంతరం విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు ఎస్.శ్యామల సురేష్, బాబు, ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, హారిక, నవీన, కృష్ణ, లావణ్య, విద్యార్థులు తదితరులున్నారు.



టీఆర్ఎస్ పార్టీకే కుల సంఘాల మద్దతు

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని సామలపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు, శేర్‌పల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ కే తమ మద్దతు అని తీర్మానించారు. ఈ తీర్మాన పత్రాన్ని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా రమేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు వేలూరు వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాధవ రెడ్డి, ప్రజా ప్రతినిధులు కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచార రథాన్ని ప్రారంభించిన నాయకులు

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల మదన దుర్గమ్మ ఆలయంలో సోమవారం నాడు బీజేవై ఎమ్ మండల అధ్యక్షుడు గుర్రం శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రచార రథానికి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈటెల రాజేందర్‌ను గెలిపించాలని అన్నారు. ఈటాల రాజేందర్ నాయకత్వాన్ని బలపరచి బారి మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోదండం శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు గుర్రం శ్రీధర్, బీజేపీ ఉపాధ్యక్షులు భీమరి గణేష్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి యాదగిరి, బీజేవైఎం ఉపాధ్యక్షులు నర్ర రాజ్ కుమార్, పానకంటి కరుణాకర్ రెడ్డి, భీమరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం పోలింగ్ సాధనే లక్ష్యం



జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

వంద శాతం పోలింగ్ సాధనే లక్ష్యంగా ఎలక్టోరల్ లిటరసి క్లబ్ సభ్యుల భాగస్వామ్యం కావాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని విసిహాల్ లో, స్వీప్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఎలక్టోరల్ లిటరసి క్లబ్ సభ్యులను భాగస్వామ్యం చేయాలని విద్యార్థి హామీ పత్రంను రూపొందించడం జరిగింది. ఎస్పీ రోహిణి ప్రియదర్శినితో కలిసి భవిష్యత్ ఓటర్ల, యువ ఓటర్ల హామీ పత్రమును విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు వారి తల్లి దండ్రులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించి పోలింగ్ 100 శాతం జరిగే విధంగా భాగస్వాములుగా చేయాలని, త్వరలో ఈ హామీ పత్రాలను ఉన్నత పాఠశాలలకు, కళాశాలలకు అందజేయాలన్నారు. సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ , ఎలక్టోరల్ లిటలిసి క్లబ్, నోడల్ అధికారులు, విద్యార్థులకు అందజేసి వారిచే ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో పద్మ శ్రీ, ఆర్డీఓలు అంబదాసు రాజేశ్వర్, శ్రీనివాస్, స్వీప్ నోడల్ అధికారులు రాజి రెడ్డి, బ్రహ్మ , ఎన్నికల నోడల్ అధికారులు రాధికేషన్, విజయలక్ష్మిల సాయిలు, రవిప్రకాష్, శ్రీనివాస్, యూనస్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై ప్రశ్నిస్తే దాడులు చేసి కేసులు పెడతారా



నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని జప్తి శివునూర్ హంలెట్ గ్రామ మైన కాశ్య తండా లో మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో చిన్న శంకరంపెట్ సర్పంచ్ రాజీ రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీమాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గంగా నరేందర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాశ్యా తండా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి స్థానిక అభివృద్ధిపై ప్రశ్నిస్తే దాడులు చేయడం, కేసులు పెట్టించడం ఎంత వరకు న్యాయమని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, ప్రశ్నించే వారిని బెదిరింపులకు గురిచేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఓవైపు ఎమ్మెల్యే ప్రచారం చేస్తుంటే తన తనయుడు పునీత్ రెడ్డి దాడులకు దిగడం ఎంతవరకు సమంజసమని, ఓడిపోతామనే భయంతోనే బెదిరింపులకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. ప్రజలంతా కాంగ్రెస్ తోనే ఉన్నారని, రాబోయే ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, రాష్ట్రం లో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు రాందాస్, బీసీ సెల్ అధ్యక్షుడు స్వామి, కాంగ్రెస్ నాయకులు మేడి గణేష్, ప్రభాకర్, కృష్ణ గౌడ్, కుమార్ యాదవ్, తాళ్ల కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ-చిలిపిచేడ్

చిలిపిచేడు మండలంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ బలపడుతుంది. మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి స్వగ్రామం జగ్గంపేటలో టీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, జగ్గంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందోల్ శంకర ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో పదిమంది టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు .ఈ కార్యక్రమంలో పట్లోళ్ల నవనీత రెడ్డి, యాద గౌడ్ ,బాబురావు, శేఖర్, రమేష్, రాజు, మల్లేశం, పోచయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నేడు దుబ్బాక బంద్ కి బీఆర్ఎస్ పిలుపు



నవతెలంగాణ-దుబ్బాక, దుబ్బాక రూరల్

బీఆర్ఎస్ మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై హత్య యత్నం జరిగిన సంఘటన అందరికీ తెలిసిందే. ఐతే తమ నాయకుడిపై జరిగిన దాడిలో బీజేపీ నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని సోమవారం దుబ్బాక పట్టణంలోని పురవీధుల గుండా మున్సిపల్ ఛైర్ పర్సన్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు నిరసనలు వ్యక్తం చేస్తూ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నే వనిత భూమ్ రెడ్డి, కౌన్సిలర్లు ఆస యాదగిరి, స్వామిలతో పాటు బీఆర్ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ ఎన్ని కుట్రలు, దాడులు చేసిన దుబ్బాకలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం. ప్రజల్లో ప్రభాకరన్నకు వస్తున్న మంచి పేరు తట్టుకోలేక కొంత మంది మా నాయకుడిపై హత్య ప్రయత్నం చేయించారు. ఇదేం ప్రజా స్వామ్యం బీజేపీ , కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఓటమి భయంతో ఈ దాడులు చేస్తున్న నాయకులకు త్వరలోనే తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని వ్యాఖ్యానించారు. ఎన్నికల వేళ ఇలాంటి సంఘటనలకు బీజేపీ పాల్పడటం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య





ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి హేయమైన చర్య అని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మెదక్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పై కత్తితో దాడి చేయడం అమానుషమని ఖండించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి హింసాత్మక చర్యలకు పాలుపడలేదని, అలాంటి సంస్కృతి తెలంగాణలో లేదన్నారు. రాజకీయ అసహనంతో ఇలాంటి హింసాత్మక చర్యలని ప్రోత్సహిస్తున్నట్టు కనిపిస్తుందన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకొని, ఆరోగ్యంతో తిరిగి ప్రజల్లోకి వెళ్లాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదని, ఈ ఘటనను ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా పరిగణిస్తోందన్నారు.

ఓటమి తప్పదని భౌతిక దాడులు

నవతెలంగాణ – నార్సింగి

మెదక్ ఎంపీ దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై దౌల్తాబాద్ మండలం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా జరిగిన భౌతిక దాడి అమానుషం అని జెడ్పీటీసీ బాజాపురం కృష్ణా రెడ్డి అన్నారు. సోమవారం నార్సింగి పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబుతో పాటు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత దేశం ప్రజాస్వామ్య దేశమని, ఎన్నికల లో ప్రచారం చేసుకునే హక్కు ప్రతి అభ్యర్థికి ఉందని అన్నారు. తెలంగాణలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తదన్న విషయం స్పష్టమైందని, దుబ్బాకలో ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనుల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రజలు ప్రభాకర్ రెడ్డికి భారీ మెజార్టీ కట్టబెడతారన్న విషయం స్పష్ట మైనందు వల్ల బీజేపీ భౌతిక దాడులకు దిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి కి చికిత్స అందిస్తున్న సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రి కి బయలుదేరారు.

అంతర్జాతీయ స్థాయిలో యోగాకు ప్రాముఖ్యత



అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్

నవ తెలంగాణ – సిద్దిపేట

అంతర్జాతీయ స్థాయిలో యోగకు మంచి ప్రాముఖ్యత ఉన్నదాని అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. టి టి సి భవన్ లో మూడు రోజులపాటు జరగనున్న అండర్ 14 , 17 బాలబాలికల రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ యోగా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీలో మంచి ప్రతిభ చూపించాలని కోరారు. యోగ ను ప్రతిరోజు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి పన్యాల రామేశ్వర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సతీష్, రాష్ట్ర పరిశీలకులు కమలాకర్, కరుణం గణేష్ , ఇమ్రాన్, రవీందర్, జిల్లా యోగా శిక్షణ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్యదర్శులు పాతూరు సుజాత, గ్యాదరి బిక్షపతి, ఆస లక్ష్మణ్ , వ్యాయామ ఉపాధ్యాయులు ఏర్వ అశోక్ , బండారుపల్లి శ్రీనివాసులు, రమణారెడ్డి, ఉప్పలయ్య, వెంకటస్వామి హరికిషన్, రాజ్ కుమార్, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక బలగాలతో పోలీసుల కవాతు



నవతెలంగాణ-నార్సింగి : రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరగడానికి జాతీయ ఎన్నికల కమిషన్ అనేక చర్యలు చేపడుతోంది. ముఖ్యంగా ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరగడానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు భయ విముక్తులు అయి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని విధాలా చర్యలు చేపడుతోంది. శాంతి భద్రలను కాపాడే ప్రయత్నంలో భాగంగా మండల కేంద్రంలో నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహియుద్దీన్ అధ్యక్షతన ప్రత్యేక దళాలతో కవాతు నిర్వహించారు.